ప్రజాశక్తి

శుక్రవారం 2 జూన్ 2023

5

పార్వతీపురం మన్యం

జాయింట్ కలెక్టర్‌గా గోవిందరావు

ప్రజాశక్తి-కలెక్టరేట్

పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఆర్.గోవిందరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, ఎఒ ఉమామహేశ్వరరావు, ఇతర సిబ్బంది స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ నిశాంత్ కుమార్‌ను జెసి మర్యాదపూర్వకంగా కలిశారు.

కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జెసి

జిల్లా క్రికెట్‌లో ప్యాకేజీ స్టార్లు

క్రికెట్ క్రీడా జిల్లాలో కొందరికి కాసుల వర్షం కురిపిస్తోంది. విజయనగరం జిల్లా క్రికెట్ అసోసియేషన్‌కు, సెలక్టర్లకు డబ్బే సర్వస్వమై సొంత జిల్లా క్రీడాకారులకు తీరని అన్యాయం చేస్తున్నారని క్రికెట్ క్రీడాకారులు, తల్లి తండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కొత్త అసోసియేషన్ ఏర్పాటైంది. జిల్లా క్రీడాకారులకు తప్ప మరెవరికీ చోటు ఇవ్వబోమని బాధ్యతలు చేపట్టిన కొత్త అసోసియేషన్ తెలిపింది. కొద్ది కాలానికే ఆ హామీని గాలికి వదిలేసి అవసరాలకు అనుగుణంగా మారిపోయారు. ఎంపిక సందర్భంగా నాయకులు పేరుచెప్పి అసోసియేషన్ పెద్దలు, సెలెక్టర్లు దందా సాగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

- ఫేక్ సర్టిఫికెట్లతో జిల్లా జట్టులో క్రీడాకారులకు చోటు
- ఒక్కొక్కరి నుంచి భారీగా వసూలు?
- పక్క జిల్లాల క్రికెట్ అకాడమీలతో అవగాహన ఒప్పందాలు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ప్రతి జిల్లాకు ఒక క్రికెట్ అసోసియేషన్ ఉంది. ఈ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా సీనియర్స్, అండర్ -23, అండర్ -19, అండర్ -16, అండర్- 14, అండర్-12 విభాగాల్లో క్రికెట్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక జరుగుతుంది. జనరంజకమైన క్రీడ కావడంతో తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను క్రికెట్ ఆట ఆడించేందుకు మక్కువ చూపుతున్నారు. దీంతో క్రికెట్ ఆటలో పోటీ ఎక్కువైంది. అయితే పెద్ద స్థాయి క్రికెట్ ఆడాలంటే ముందుగా జిల్లా జట్టులోనే చోటు సంపాదించడం కీలకం. ఈ అవకాశాన్ని తమకు అనుకూలంగా క్రికెట్ అసోసియేషన్ పెద్దలు, సెలెక్టర్లు మలుచుకుంటున్నారు. ఆ జిల్లా జట్టులో ఆ జిల్లాకు చెందిన వారే ఆడాల్సి ఉంటుంది. జట్టు ఎంపికలో ముందుగా ఆధార్, స్టడీ సర్టిఫికెట్, జనన ధ్రువీకరణ పత్రం ఈ జిల్లావే అయి ఉండాలి. కానీ ఈ నిబంధనలు అమలు కావడం లేదు. పక్క జిల్లాల నుంచి పదుల సంఖ్యలో క్రీడాకారులు నకిలీ ధ్రువపత్రాలు సృష్టించుకుని ఇతర జిల్లాల్లో ఉన్న ప్రైవేట్ క్రికెట్ అకాడమీలు, వారి ఓనర్లు ఆయా అకాడమీల్లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు ఇక్కడ వారి స్నేహాలను ఉపయోగించుకొని, ఈ జిల్లా జట్టుకు పంపిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. క్రీడాకారుల ఆత్రుత, వారి అవసరాన్ని బట్టి, విజయనగరం జిల్లా క్రికెట్ అసోసియేషన్ పెద్దలు, సెలెక్టర్లు ప్రలోభాలకు గురై పక్క జిల్లా వారికి చోటు కల్పిస్తున్నారని జిల్లా క్రీడాకారులు ఆవేదన చెందుతున్నారు. గట్టిగా అడిగితే తమకు చోటు ఉండదని భయపడి లోలోన మదన పడుతున్నారు. ఎవరికైనా ఫిర్యాదు చేస్తే తమ పిల్లాడి భవిష్యత్తు ఏమవుతుందని తల్లిదండ్రులు సైతం మిన్నకుండిపోతున్నారు.

ప్రతి దానికీ రేటే..

క్రికెట్ జట్టులో చోటు దక్కాలంటే క్రీడాకారుడు ఏ స్థానంలో దిగాలి? జోన్ మ్యాచ్‌లకు ఏ విధంగా వెళ్లాలి? ఇలా ప్రతీ దానికి ఒక రేటు ఫిక్స్ చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. వెనుకబడిన జిల్లా కావడంతో ఇక్కడి క్రీడాకారులు డబ్బులు చెల్లించలేని పరిస్థితులు నెలకొనడంతో దీనినే ఆసరాగా తీసుకున్న జిల్లా క్రికెట్ పెద్దలు పక్క జిల్లాల క్రీడాకారుల నుంచి డబ్బులు తీసుకుని చోటు కల్పిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

పేరు కార్యదర్శిది... పెత్తనం మిగతా వారిది

జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా ఎమ్ఎల్ఎన్ రాజు వ్యవహరిస్తున్నారు. ఈయనకు రాజకీయ నేపథ్యం ఉండటంతో నేతల సిఫార్సుతో ఒకరిద్దరికి చోటు కల్పిస్తే, మిగతాదంతా సెలెక్టర్లే కానిస్తున్నారు. ప్రతి విభాగంలో జిల్లా జట్టులో ఎంపిక కావాలంటే ముందుగా ప్రాపబుల్స్ జట్టుకు ఎంపిక కావాలి. ఈ ఏడాది ఇప్పటివరకు అండర్-19, అండర్-16, అండర్-14 విభాగాల్లో ఎంపిక పోటీలు నిర్వహించారు. ఎంపిక చేసిన 30 నుంచి 35 మంది క్రీడాకారుల్లో ఉమ్మడి జిల్లా క్రీడాకారుల కంటే, పక్క జిల్లాల వారే అత్యధికంగా ఉన్నారనే విమర్శలు ఉన్నాయి. ఒక్కో విభాగంలో పక్క జిల్లా వాసులు సుమారు 20 నుంచి 25 మంది వారే ఉంటున్నారు. 15 మంది ఉన్న తుది జట్టు లో ఉమ్మడి జిల్లా క్రీడాకారులు ఇద్దరు ముగ్గురికి మించి ఉండటం లేదని క్రీడాకారులు అంటున్నారు. ఈ విషయం కనీసం కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లకుండా మిగతా అసోసియేషన్ సభ్యులు, సెలెక్టర్లు తుదిజట్టు ఎంపికలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

నకిలీ పత్రాలతో చోటు

జిల్లా క్రికెట్లో చోటు సంపాదిస్తున్న పక్క జిల్లా క్రీడాకారులు సమర్పిస్తున్న ధ్రువపత్రాల్లో అత్యధికం నకిలీవేనని ఆరోపణలు వస్తున్నాయి. ఉదాహరణ విజయనగరంలో లేని బ్యాండ్ వీధి, బజారు వీధి చిరునామా పేరుతో సృష్టించిన నకిలీ ఆధార్ కార్డులు ఉన్నాయి. దీనిపై పూర్తిస్థాయి విచారం జరిపితే ఏవి అసలైనవో, నకిలీవో తెలుస్తాయని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లా క్రీడాకారులకు మొండిచేయి

ఉమ్మడి జిల్లాలోని మారు మూల ప్రాంతాల నుంచి విజయనగరంలో అద్దెకు రూము తీసుకొని శిక్షణ పొందుతుండగా కొంతమంది తల్లి తండ్రులు రోజు ఉదయం, సాయంత్రం వాహనాల్లో శిక్షణకు వారి పిల్లల్ని తీసుకొచ్చి క్రికెట్ ఆడిస్తున్నారు. దీని కోసం లక్షల్లో ఖర్చు చేస్తున్నారు. ఏడాది మొత్తం ఇక్కడ శిక్షణ పొంది చివరకు జిల్లా జట్టు ఎంపిక సమయంలో పిల్లలు పేర్లు జాబితాల్లో లేవని తెలిసి తల్లడిల్లిపోతున్నారు. ఎవరికి చెప్పాలో తెలియక, రాజకీయ పలుకుబడి లేక కొంతమంది ఆటకు దూరమవుతున్న పరిస్థితులు నెలకొంటున్నాయి.

డిప్యూటీ స్పీకర్, జెడ్‌పి ఛైర్మన్, కలెక్టర్ దృష్టి సారించాలి

జిల్లా క్రికెట్ జట్టు ఎంపికలో జరుగుతున్న బాగోతాలపైనా, క్రీడాకారులకు జరుగుతున్న అన్యాయంపై డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఛైర్మన్ హోదాలో ఉన్న కలెక్టర్ నాగలక్ష్మి దృష్టి సారించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. రాజకీయ నాయకుల సిఫార్సులతో పక్క జిల్లా క్రీడాకారులను ఎంపిక చేస్తున్న నేపథ్యంలో జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోవాల్సి ఉంది.

ఫేక్ సర్టిఫికెట్లు పెట్టిన వారిని తొలగిస్తాం

- ఎంఎల్ఎన్ రాజు, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి

ఫేక్ సర్టిఫికెట్ల విషయంపై అసోసియేషన్ కార్యదర్శి ఎంఎల్ఎన్ రాజు దృష్టికి ప్రజాశక్తి తీసుకెళ్లగా గురువారం హుటాహుటిన విజ్జీ స్టేడియంకు వెళ్లి అండర్ 14 క్రీడాకారుల సర్టిఫికెట్లు పరిశీలించారు. ఇద్దరు క్రీడాకారులు విశాఖ జిల్లాకు చెందిన వారు 30మంది ప్రాబబుల్స్‌లో ఉన్నట్లు తేలింది. వారిద్దరినీ జట్టు నుంచి తప్పించారు. అన్ని విభాగాల్లో ఎంపికైన వారి సర్టిఫికెట్లు తనిఖీ చేస్తామని, ఫేక్ సర్టిఫికెట్లకు అవకాశం లేకుండా చూస్తామని తెలిపారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఆయా విభాగాల్లో ఎంపిక చేస్తామన్నారు. క్రీడాకారులు ఎక్కడ పుట్టినా మన జిల్లాలో విద్యను అభ్యసిస్తే ప్రతిభ ఉంటే ఎంపిక చేస్తామన్నారు. ఎంపికలో ఎటువంటి అపోహలకు తావులేదని తెలిపారు.

ర్యాలీ చేస్తున్న మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నాయకులు, కార్మికులు

సమస్యలు పరిష్కరించకపోతే టిడిపికి పట్టిన గతే

- ప్రభుత్వాన్ని హెచ్చరించిన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు
- సాలూరులో జీపుజాతాకు ఘనస్వాగతం

ప్రజాశక్తి-సాలూరు

రాష్ట్రంలోని మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే గతంలో టిడిపి ప్రభుత్వానికి పట్టిన గతే వైసిపి ప్రభుత్వానికీ పడుతుందని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన జీపుజాతాకు పట్టణంలోని గాంధీనగర్‌లో మున్సిపల్ కార్మికులు, మహిళలు బుధవారం రాత్రి ఘనస్వాగతం పలికారు. గురువారం కార్మికులతో బోసు బొమ్మ జంక్షన్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యల్ని పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని చెప్పారు. ఎన్నికల ముందు సిఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తానని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు 010 ఖాతా ద్వారా జీతాలు చెల్లించాలని కోరారు. కనీస వేతనం 26 వేల రూపాయలు చేయాలన్నారు. క్లాప్ డ్రైవర్‌లకు కనీస వేతనం 18,500 ఇవ్వాలని కోరారు. గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో కూడా కార్మికుల సమస్యల్ని చంద్రబాబు నాయుడు పెడచెవిన పెట్టారని, గత ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు బుద్ధి చెప్పారని చెప్పారు. చంద్రబాబు బాటలోనే జగన్ మోహన్ రెడ్డి కూడా నడుస్తున్నారని, అదే కొనసాగిస్తే రానున్న ఎన్నికల్లో గుణపాఠ: చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు రాజు, ఎన్‌వై నాయుడు, పీటర్, పట్టణ నాయకులు టి.వెంకటరావు, శంకరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఉమామహేశ్వరరావు

రైతు భరోసా బృహత్తర కార్యక్రమం

కలెక్టర్ నిశాంత్‌కుమార్

ప్రజాశక్తి- పాలకొండ

రైతు భరోసా బృహత్తర కార్యక్రమమని కలెక్టర్ నిశాంత్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లా స్థాయిలో రైతు భరోసా పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎదురుగా ఖాళీ స్థలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు అవసరాలను గుర్తించి ఆ సమయంలో బ్యాంకు ఖాతాలోకి నగదు జమ చేయడం మంచిదన్నారు. మూడు దఫాలుగా నగదు ఖాతాల్లోకి జమ చేస్తున్నట్లు చెప్పారు. పార్వతీపురం మన్యం పరిధిలో లక్షా 42 వేల మంది రైతులకు రైతుభరోసా కింద రూ.107 కోట్లు జమ చేస్తున్నట్లు చెప్పారు. పాలకొండ నియోజకవర్గ పరిధిలో 41 వేల మంది రైతులకు రైతుభరోసా మంజూరైనట్లు వెల్లడించారు. జిల్లాలో 306 రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులకు మెరుగైన సేవలందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే నాలుగు సార్లు జాతీయ స్థాయిలో జిల్లాకు గుర్తింపు వచ్చిందని చెప్పారు. ప్రతి ఉద్యోగి సహకారంతోపాటు ప్రజల సహకారం కూడా ఉందన్నారు. రూ.3 కోట్ల అవార్డు కూడా వచ్చిందన్నారు. ఎమ్మెల్యే వి.కళావతి మాట్లాడుతూ విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రైతుల అవసరాలను గుర్తించి ఆర్‌బికెల ద్వారా ఎరువులు, విత్తనాలతోపాటు మరెన్నో సదుపాయాలు అందిస్తుందన్నారు. అవినీతికి ఆస్కారం లేదని, పార్టీలకు అతీతంగా ప్రభుత్వం సేవలందిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌ను ప్రతిఒక్కరూ ఆదరించాలని కోరారు. జాతీయ స్థాయిలో నీతి అయోగ్ నుంచి జిల్లా కలెక్టర్ ప్రశంసలు పొందడం జిల్లాకే గర్వకారణమన్నారు. పాలకొండలో ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయాలని, ఏరియా ఆస్పత్రికి నిధులు మంజూరు చేయాలని, సీతంపేటలో గిరిజనులు పండించిన పంటలు నిల్వ చేసుకోవడానికి స్టోరేజ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ పేరుతో గత ప్రభుత్వం పూర్తిగా వ్యవసాయ రంగాన్ని పూర్తి నిర్వీర్యం చేసిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు కలెక్టర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నూరల్ కమర్, వ్యవసాయ శాఖ జెడి రాబర్ట్ పాల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ హిమరక మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.



రైతులకు నమూనా చెక్కు అందజేస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్

ఎంపి బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేయాల్సిందే

రెజ్లర్లకు మద్దతుగా నిరసనలు

ప్రజాశక్తి-కలెక్టరేట్

రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎమ్‌పి బ్రిజ్‌భూషణ్ సింగ్‌ను అరెస్టు చేయాల్సిందేనని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. రెజ్లర్లు చేపడుతున్న పోరాటానికి మద్దతుగా గురువారం సిఐటియు, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, గిరిజన సంఘం, పట్టణ పౌర సంక్షేమ సంఘం, తదితర సంఘాల ఆధ్వర్యంలో బెలగాంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ క్రీడాకారుల పట్ల మోడీ ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. క్రీడాకారులు దేశానికి పతకాలు తీసుకొస్తుంటే, బిజెపి ఎమ్‌పిలు, మంత్రులు మాత్రం వారిపట్ల నీచంగా ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. దేశంలో రెజ్లర్లపై పాల్పడుతున్న దాడులపై తీవ్రంగా మండిపడ్డారు. మహిళా రెజ్లర్లను బిజెపి ఎమ్‌పి బ్రిజ్‌భూషణ్, హర్యానా మంత్రి సందీప్ సింగ్ మానసికంగా హింసించి, వారి స్థాయిని కించపరిచేటట్లు వ్యవహరించారని ఆవేదన వ్యక్తంచేశారు. జాతీయ స్థాయి క్రీడాకారులకే ఇంత దుస్థితి ఏర్పడితే, సాధారణ క్రీడాకారిణుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో బిజెపి ప్రభుత్వ తీరుతో స్పష్టంగా అర్థమౌతోందని వాపోయారు. ఢిల్లీలో 45 డిగ్రీల ఎండల్లో నడిరోడ్డుపై రెండు నెలలుగా రెజ్లర్లు ఆందోళన చేస్తున్నా ప్రధాని మోడీ స్పందించకపోవడం దౌర్భాగ్యమన్నారు. క్రీడాకారుల ప్రోత్సాహానికి ప్రభుత్వం కట్టుబడి ఉండటానికి, భవిష్యత్తులో ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.మన్మథరావు, జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు, కోశాధికారి జి.వెంకటరమణ, ఐద్వా జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీదేవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.రాజశేఖర్, ఎండిఎం కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వై.శాంతికుమారి, అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.సంఘం, అయర్ల సంఘం జాతీయ కమిటీ సభ్యులు పి.భాస్కరరావు, ఎఐసిసిటిసి నాయకులు ఎ.ఉపేంద్ర, సహదేవుడు, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.రామస్వామి, గిరిజన సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి పాలక రంజిత్ కుమార్, పట్టణ పౌరసంక్షేమ సంఘం నాయకులు బి.సూరిబాబు, ఎస్.చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

పాలకొండ రూరల్: బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేయాలని పాలకొండలో సిఐటియు ఆధ్వర్యాన నిరసన చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు మాట్లాడారు. ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కొమరాడ : కొమరాడ మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ సెంటర్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేయాలని నిరసన తెలిపారు. అనంతరం సిఐటియు నాయకులు కొల్లి సాంబమూర్తి, ఎపి రైతు సంఘం నాయకులు ఎ.ఉపేంద్ర మాట్లాడారు.

పార్వతీపురంలో నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

క్రీడా పాఠశాలలో ప్రవేశాలు

ప్రజాశక్తి-కలెక్టరేట్

కడపలోని డాక్టర్ వైఎస్ఆర్ రాష్ట్ర క్రీడా పాఠశాలలో 2023 - 24 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి ఎంపికలు నిర్వహించనున్నట్లు డిఎస్ఎ సిఇఒ బి.రామగోపాల్ తెలిపారు. 4వ తరగతిలో 40 సీట్లు (20 బాలురు, 20 మంది బాలికలు), 5వ తరగతిలో 11 సీట్లు (7 బాలురు, 4 బాలికలు) భర్తీ చేయడానికి ఎంపికలు నిర్వహించాలని రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు శాప్ వైస్-ఛైర్మన్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరం కోసం సబ్జెక్ట్ స్కూల్‌లో విద్యార్థుల ప్రవేశానికి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఎంపికలు నిర్వహిస్తారని చెప్పారు. దరఖాస్తుదారుడు పుట్టిన తేదీ ధ్రువపత్రం, ఒకటి నుంచి మూడో తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్, 3 పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు జతచేయాలని చెప్పారు. మండల స్థాయిలో ఎంపిడిఒ ఛైర్మన్‌గా, తహశీల్దారు, ఎంఇఒ, హెచ్‌ఎం సభ్యులుగా ఈ నెల 15 నుంచి 20 వరకు మండల ప్రధాన కేంద్రంలో ఎంపిక జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్ ఛైర్మన్‌గా, జిల్లా చీఫ్ కోచ్, సీనియర్ కోచ్ సభ్యులుగా, డిఎస్ఎ సిఇఒ కన్వీనర్‌గా 22 నుంచి 26 వరకు జిల్లా కేంద్రంలో ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర స్థాయి ప్రక్రియ 29, 30 తేదీల్లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరుగుతుందని వివరించారు.

గురుకులాల్లో బదిలీల జాతర

ప్రజాశక్తి-గుమ్మలక్ష్మీపురం

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన గురుకుల పాఠశాలలు, కళాశాలలో బదిలీల జాతర మొదలైంది. ఈ మేరకు ఐదు సంవత్సరాలు దాటిన ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు తమ ప్రదేశాల నుంచి వేరొక చోటికి బదిలీలు జరిగాయి. పార్వతీపురం మన్యం జిల్లాలో భద్రగిరి గిరిజన గురుకుల బాలికల కళాశాలకు అల్లు సత్యవతి ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా వస్తున్నారు. ఈమె భద్రగిరి గిరిజన గురుకుల బాలుర కళాశాలలో విధులు నిర్వహిస్తూ బదిలీపై వచ్చారు. భద్రగిరి బాలుర కళాశాలకు సీతంపేటలో విధులు నిర్వహిస్తున్న ఎం.యుగంధర్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా బదిలీపై వచ్చారు. గిరిజన గురుకుల బాలికల (పిటిజి) పాఠశాలకు ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా ఎన్.సుబ్రహ్మణ్యం వస్తున్నారు. ఆయన అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నుంచి వస్తున్నారు. కొమరాడ బాలుర గురుకుల పాఠశాలకు డి.లక్ష్మణరావు ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా బదిలీపై రానున్నారు. ఈ మేరకు వీరందరికీ మరో రెండు రోజుల్లో బదిలీల ఉత్తర్వులు రానున్నాయని తెలిసింది.

బాలికల కబడ్డీ జట్టు కోచ్‌గా విజయలక్ష్మి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఈనెల 6 నుంచి 10 వ తేదీ వరకు ఢిల్లీలో జరిగే 66వ అండర్ -19 జాతీయ స్థాయి కబడ్డీ పోటీలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ బాలికల జట్టుకు కోచ్‌గా గరివిడి మండలం కోనూరు జిల్లా పరిషత్ హై స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయరాలు, జాతీయ క్రీడాకారిణి ఎస్. విజయలక్ష్మి నియమితులయ్యారు. ఆమె నియామకం పట్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు జి.ఈశ్వర్ కౌశిక్ , కార్యదర్శి సూరిబాబు, అండర్ 19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి కృష్ణ, ఉపాధ్యక్షులు బొమ్మన రామారావు, ఎస్‌జిఎఫ్ కార్యదర్శి ఎల్ వి రమణ, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం సభ్యులు హర్షం వ్యక్తంచేశారు.

కోలాహలంగా రాజన్నదొర జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-సాలూరు

డిప్యూటీ సిఎం రాజన్నదొర జన్మదిన వేడుకలు గురువారం ఆయన నివాసంలో కోలాహలంగా జరిగాయి. ఉదయాన్నే ఆయన భార్య రోజమ్మ, కుమారుడు పవన్ కుమార్ దొరతోపాటు ముఖ్యనాయకులతో బర్త్‌డే కేక్ కట్ చేసి తినిపించారు. ఎఎంసి ఛైర్‌పర్సన్ దండి అనంతకుమారి, వైసిపి సీనియర్ నాయకులు దండి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ అధ్యక్షుడు జర్జాపు ఈశ్వరరావు తొలుత శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంతో పాటు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. కొద్ది రోజుల క్రితం జరిగిన బైక్ ర్యాలీలో కాలికి స్వల్ప గాయం కావడంతో ఆయన కుర్చీలో కూర్చొనే శుభాకాంక్షలు అందుకున్నారు. విజయనగరం జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, విశాఖపట్నం జిల్లా జెడ్‌పి ఛైర్‌పర్సన్ సుభద్ర, జిసిసి ఛైర్ పర్సన్ శోభా స్వాతిరాణి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ వైస్ ఛైర్మన్లు జర్జాపు దీప్తి, వంగపండు అప్పలనాయుడు, కౌన్సిలర్లు గిరి రఘు, గొర్లి వెంకటరమణ, పప్పల లక్ష్మణరావు, వైస్ ఎంపిపి రెడ్డి సురేష్, సువ్వాడ గుణవతి, పాచిపెంట ఎంపిపి బి.ప్రమీల, వైసిపి మక్కువ మండల అధ్యక్షులు మావుడి రంగునాయుడు, సంక్షేమ శాఖ ఇఎన్ సి శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ బి.సూర్యనారాయణ, ఎటిడబ్ల్యుఒ కె.శ్రీనివాసరావు, సిఐ సిహెచ్.శ్రీనివాసరావు, టౌన్ ఎస్ఐలు నారాయణరావు, పాపారావు, రూరల్ సిఐ ధనుంజయరావు, ఎస్ఐ ప్రయోగమూర్తి శుభాకాంక్షలు తెలిపిన వారిలో వున్నారు.



కుటుంబ సభ్యులతో కలిసి కేకు కట్ చేస్తున్న డిప్యూటీ సిఎం రాజన్నదొర

సవరభాషా వాలంటీర్లను రెన్యువల్ చేయాలి

ప్రజాశక్తి- సీతంపేట

సవరభాష విద్యా వాలంటీర్లను రెన్యువల్ చేయాలని యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఆరిక భాస్కరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో సవరభాషా వాలంటీర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం ప్రకారం ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు మాతృభాషలోనే విద్యను బోధించాలని తెలిపారు. సవరభాష విద్యా వాలంటీర్ల వల్ల గిరిజన విద్య అభివృద్ధి చెందిందని, డ్రాపవుట్లు ఉండవని చెప్పారు. సవరభాషా వాలంటీర్లకు రూ.21 వేలు వేతనం ఇవ్వాలని, నెలనెలా జీతాలు తప్పనిసరిగా చెల్లించాలని కోరారు. సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కుండంగి కృష్ణారావు, రాష్ట్ర ఆదివాసీ మాతృభాషా విద్యా వాలంటీర్ల సంఘం కార్యదర్శి సవరడొంబు తదితరులు పాల్గొన్నారు.

దాహార్తి తీర్చేందుకే క్రాష్‌ప్రోగ్రాం

ప్రజాశక్తి - కురుపాం

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికే క్రాష్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు ఎంపిపి శెట్టి పద్మావతి అన్నారు. గురువారం స్థానిక మేజర్ పంచాయతీ కురుపాంలో శోభలతాదేవి కాలనీలో నిర్వహించిన క్రాష్‌పోగ్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 15 తేది నుంచి మండలంలో 23 పంచాయతీల్లో పర్యటించి, మరమ్మతులకు గురైన తాగునీటి బోర్లను బాగు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ గార్ల సుజాత, ఉప సర్పంచ్ షేక్ అదిల్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ ఆర్.వేణుగోపాల్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఎస్.కార్తిక్, బోర్ మెకానిక్‌లు శ్రీను, మోహన్ పాల్గొన్నారు.

పుస్తకాలను పరిశీలిస్తున్న డిప్యూటీ డిఇఒ విజయకుమారి

స్టాక్ పాయింట్ పరిశీలన

ప్రజాశక్తి-వీరఘట్టం

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాలలో పుస్తకాల స్టాక్ పాయింట్‌ను గురువారం పాలకొండ డిప్యూటీ డిఇఒ ఆర్.విజయకుమారి పరిశీలించారు. ఎన్ని రావాల్సి ఉందో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందుబాటులోకి వచ్చిన తర్వాత పాఠశాలకు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంఇఒ ఎ.శ్రీనివాసరావు, ఎంపిడిఒ వై.వెంకటరమణ, ఉపాధ్యాయులు అన్నాజీరావు, తదితరులు ఉన్నారు.

కూలీలతో మాట్లాడుతున్న ఎంపిడిఒ ప్రసాద్

ఉపాధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-సీతానగరం

మండలంలోని షోరూంపేట, అప్పయ్యపేట గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఎంపిడిఒ ఎంఎస్ఎల్ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్ణీత సమయాలలోనే పనులు చేయాలన్నారు. ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని, పెండింగ్ బిల్లులు లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిటిసి బి.కుసుమ సూర్యనారాయణ, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

పనిదినాలు పూర్తి చేయాలి

సీతంపేట : ఉపాధి హామీ ద్వారా నిర్దేశించిన 14 లక్షల పని దినాల లక్ష్యాలు పూర్తి చేయాలని ఎంపిడిఒ కొండపల్లి సత్యం అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం ఉపాధి సిబ్బంది సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబు కార్డు ఉన్నవారికి తప్పనిసరిగా పని కల్పించాలన్నారు. లేనివారికి జాబు కార్డులు పంపిణీ చేయాలన్నారు. ఉపాధి హామీ ద్వారా ఉద్యాన శాఖ సమన్వయంతో మొక్కలు నాటేందుకు అంచనా వేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎపిఒ సాగర్ బాబురావు, తదితరులు ఉన్నారు.

లక్ష్మీపురంలో ఫ్యామిలీ ఫిజీషియన్

ప్రజాశక్తి-సీతానగరం

మండలంలోని లక్ష్మీపురంలో గురువారం పెదంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం.రాధాకాంత్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు తనిఖీలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇఒ సత్యనారాయణ, హెల్త్ అసిస్టెంట్ వెంకటేష్, ఎఎన్ఎం బి.రమాదేవి, తదితరులు పాల్గొన్నారు

నరిసిపురంలో..

పార్వతీపురం రూరల్ : మండలంలోని నరిసిపురం గ్రామంలో గురువారం బందలుప్పి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం.తిరుమల ప్రసాద్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలో రోగులను పరిశీలించి, అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. అనంతరం గ్రామంలో పర్యటించి మంచం ఉండి వైద్య సేవలు పొందుతున్న వారిని పరిశీలించి తగు వైద్య సూచనలు చేశారు.

రీసర్వేను పరిశీలిస్తున్న తహశీల్దార్ బుచ్చయ్య

రీసర్వే వేగవంతం

ప్రజాశక్తి-పాలకొండ రూరల్

రీ సర్వేను వేగవంతం చేయాలని ఇన్‌ఛార్జి తహశీల్దార్ బుచ్చయ్య అన్నారు. పాలకొండ పట్టణంలో జరుగుతున్న ఈ సర్వే కార్యక్రమాన్ని గురువారం పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. సర్వేకు రైతులు సహకరించాలని కోరారు. సంబంధిత రైతులను పిలిపించి సర్వే చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు.

4న మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-వీరఘట్టం

పాలకొండలోని సాహితి జూనియర్ కాలేజ్ రోడ్డులో ఈ నెల నాలుగో తేదీన హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఎస్.పద్మరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేయాలని కోరారు.

అడ్డుకుందామనుకుంటే అందలమెక్కించారు

- కళా వ్యూహానికి అశోక్ చెక్
- కనకల, కలిశెట్టికి సత్కారం వెనుక అసలు కథ ఇదేనా?

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి



ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న నాయకులను ఓ నేత అడ్డుకోవడానికి చూస్తుంటే, అదే నాయకులను మరో నేత అందలమెక్కించారు. చూడడానికి ఇదంతా యాధృచ్ఛికంగా కనిపిస్తున్నా చీదరింపులు, సత్కారాల వెనుక లోతైన రాజకీయలే గోచరిస్తున్నాయని టిడిపిలోని కొంతమంది నాయకుల విశ్లేషణ. ఇటీవల టిడిపి జిల్లా కార్యాలయం (అశోక్ బంగ్లా)లో జరిగిన సంఘటన పంతాలకు పట్టింపులకు దారితీసింది. ఎన్టీఆర్ శతజయంతోత్సవంలో భాగంగా నిర్వహించిన బహిరంగ సభ వేదికపైకి విజయనగరం పార్లమెంట్ పరిధిలోని ఎచ్చెర్ల నాయకులు కలిశెట్టి అప్పలనాయుడ్ని విజయనగరం నియోజకవర్గ నాయకులు కనకల మురళీమోహన్ ఆహ్వానించడంపై పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు తీవ్ర అభ్యంతరం తెలపడం విధితమే. ఇదే విషయమై మురళీ మోహన్‌తో పాటు పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు నాగార్జునపైనా కొపం ప్రదర్శించారు. దీంతో, తీవ్ర మనస్థాపానికి గురైన కనకల, కలిశెట్టి తమ సహచర నాయకులు, సన్నిహితుల వద్ద తమ గోడు వినిపించారు. సరిగ్గా వీరిద్దర్నీ ఇటీవల రాజమండ్రిలో జరిగిన మహానాడులో సాక్షాత్తు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు శాలువాలతో సత్కరించడం చర్చనీయాంశంగా మారింది. కళా అవమానించిన నాయకులను సాలువాలతో గౌరవించడం యాధృచ్ఛికం అనుకోలేమని, ఎవరో పెద్దనేతే వీరిగురించి బాబు వద్ద ప్రస్తావించి ఉండవచ్చని, ఆ సంఘటన కూడా కారణం కావచ్చని టిడిపిలో చర్చనడుస్తోంది. కనకల, కలిసిశెట్టి మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజుకు తొలి నుంచీ అనుయాయులుగా ఉన్నారు. ఈనేపథ్యంలో రాజుగారే వీరికి గుర్తింపు లభించే విధంగా వ్యూహాత్మక ప్రయత్నం చేసి ఉంటారని కూడా పలువురు భావిస్తున్నారు.

ఈ విషయం కాస్త పక్కనబెడితే ఎచ్చెర్ల నియోజకవర్గంలో కళా వెంకటరావుకు సమాంతరంగా కలిశెట్టి ఆధ్వర్యాన పార్టీ కార్యక్రమాలు నడుస్తున్నాయి. దీన్ని కళా జీర్ణించు కోలేకపోతున్నారని కలిశెట్టి అనుయాయుల వాదన. అందులో భాగంగానే కొన్ని నెలల క్రితం 'ఇదేం ఖర్మం' కార్యక్రమంలో భాగంగా రాజాం వెళ్తున్న చంద్రబాబు రణస్థలంలో ఆగేందుకు కూడా అవకాశం ఇవ్వలేదని, అయినా పార్టీ పెద్దల సహకారంతో కలిశెట్టి చంద్రబాబును ఆపి స్వాగతం పలికారని చాలా కాలంగా చర్చ నడుస్తోంది. రానున్న ఎన్నికల్లో వన్ మెన్ షోగా ఉండేందుకు కళా వెంకటరావు పావులు కదుపుతున్నారని, అందువల్లే కలిశెట్టిని కలుపుకుని ముందుకు సాగడం లేదని ఆ పార్టీలో రచ్చ నడుస్తోంది.

ఇఇకి బదిలీ

ప్రజాశక్తి-సీతంపేట

సీతంపేట ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.మురళికి చింతూరు ఐటిడిఎ ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ విభాగానికి ఇఇగా బదిలీ అయింది. అక్కడ పని చేసిన సింహాచలాన్ని సీతంపేట ఇఇగా బదిలీ చేశారని సమాచారం తెలిసింది. సీతంపేట మండలంలో మల్లి ప్రతిభ కళాశాల ప్రిన్సిపల్ ఎం.యుగంధర్‌కి భద్రగిరి బదిలీ అయింది. సీతంపేట బాలురు గురుకుల కళాశాల ప్రిన్సిపల్ విశ్వనాథం.. మల్లి ప్రతిభా కళాశాల ప్రిన్సిపల్‌గా బదిలీ అయ్యారు.

బలిజిపేట తహశీల్దార్‌గా అప్పలరాజు

తహశీల్దార్ అప్పలరాజు

ప్రజాశక్తి-బలిజిపేట

బలిజిపేట తహశీల్దార్‌గా పి.అప్పలరాజు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయన పార్వతీపురం నుంచి బదిలీపై వచ్చారు.

కొనసాగుతున్న వంతెన పనులు

ప్రజాశక్తి-వీరఘట్టం

వీరఘట్టం మండల కిమ్మి, వంగర మండలం రుషింగి గ్రామాల మధ్య నాగావళి నదిపై వంతెన నిర్మాణ పనులు కొనసాగుతూనే ఉన్నాయి. 2008 సెప్టెంబర్ 26న కిమ్మి- రుషింగి గ్రామాల మధ్య జరిగిన నాటు పడవ బోల్తా ఘటనలో ఎనిమిది జల సమాధి అయ్యారు. దీంతో నాగావళి నదిపై రూ.27 కోట్లతో వంతెన నిర్మాణం పనులు చేపట్టేందుకు అప్పటి ముఖ్యమంత్రి కీర్తిశేషులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ పనులను 2012లో ప్రారంభించారు. హైదరాబాద్‌కు చెందిన నితిన్ సాయి కనస్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో పనులు సాగుతున్నాయి. ఈ ఇక్కడ 16 పిఆర్‌పాటు రెండు అబట్‌మెంట్స్ నిర్మించాల్సి ఉంది.

కడకల్లా గ్రామం వద్ద పడవపై ఎక్కించిన వాహనాలు

కిమ్మి గ్రామం వద్ద వంతెన పై నో ఎంట్రీ బోర్డు

ఈ ఏడాది ఫిబ్రవరి 7న 12, 13 పిఆర్‌ల మధ్య వంతెన స్లాబ్ పనులను పరిశీలించేందుకు వచ్చిన రోడ్లు, భవనాల శాఖ డిఇ డి.గౌరీశంకర్‌ను వంతెన పనులు ఎప్పటికి పూర్తవుతాయని విలేకరుల ప్రశ్నించగా, మార్చి నెలాఖరికి పూర్తవుతుందని వివరణ ఇచ్చారు. గడువు తేదీ ముగిసి రెండు నెలలు కావస్తున్నా వంతెన పనులు పూర్తి కాకపోవడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం కాలిబాట వరకే రాకపోకలు సాగిస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు కడకల్ల గ్రామ సమీపంలో పడవపై వాహనాలు ఎక్కించి రాకపోకలు సాగిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి వంతెన పనులు పూర్తిచేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రాధాన్యత పనులకు నిధులివ్వాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్

పాధాన్యత పనులు పూర్తిచేసేందుకు అవసరమయ్యే నిధులను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె.ఎస్.జవహర్‌రెడ్డి జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భూమి రీసర్వే ప్రక్రియ వచ్చే ఏడాది ఫిబ్రవరికి పూర్తిచేయాలన్నారు. రీ-సర్వే, గ్రామీణ అభివృద్ధి, గృహనిర్మాణం, పంచాయతీరాజ్, ఉపాధి హామీ, ఆధార్ సీడింగు, తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీలో పని కల్పించుటకు జాబ్ కార్డులు మంజూరు చేశామని, ప్రతి గ్రామంలో ఉపాధి చూపించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, పార్వతీపురం ఐటిడిఎ పిఒ సి.విష్ణు చరణ్, డిఆర్ఒ జె.వెంకటరావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి ఎం.వి.ఆర్.కృష్ణాజి, జిల్లా ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీరింగ్ అధికారి ఒ.ప్రభాకర రావు, డిపిఒ బలివాడ సత్యనారాయణ, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి కె. రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్, జెసి, ఐటిడిఎ పిఒ

విద్యుత్తు పొదుపుతోనే పర్యావరణ రక్షణ

ఎపి ఇపిడిసిఎల్ ఎస్ఇ నాగేశ్వరరావు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విద్యుత్ పొదుపు చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడినవారం అవుతామని ఎపిఇపిడిసిఎల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ పి.నాగేశ్వరరావు అన్నారు. గురువారం సింగపూర్ సిటీ అపార్ట్‌మెంట్ వాసులతో 'పొదుపు చేయండి- పర్యావరణాన్ని కాపాడండి' అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. నేడు విద్యుత్ అనేది మనిషి నిత్య జీవితంలో బాగమై ఉందన్నారు. విద్యుత్ ను వృథా చేయకుండా పొదుపు పాటించడం ద్వారా ఇంధన ఆదాతో పాటు పర్యావరణాన్ని పరోక్షంగా కాపాడిన వారం అవుతామని అన్నారు. దేశంలో రానున్న రోజుల్లో విద్యుత్ అవసరం కోసం రూ.32 లక్షలు కోట్లు కేటాయించాల్సి వస్తుందని అన్నారు. మన భవిష్యత్ తరాల వారికి మెరుగైన సమాజాన్ని అందించాలంటే మనం ఇప్పటి నుంచే పిల్లలకు పొదుపు చేయడం పట్ల అవగాహన కల్పించడం ద్వారా సాధ్యమన్నారు. అనంతరం ఇఇ నాగిరెడ్డి కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు విద్యుత్ తక్కువ వినియోగించే యంత్ర పరికరాలు, స్టార్ గుర్తు ఉన్న వస్తువులు వాడకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టెక్నికల్ డిఇ ధర్మ రాజు, ఎడిఇ సత్యనారాయణ పాల్గొన్నారు.

విద్యుత్తు పొదుపుపై ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్ఇ నాగేశ్వరరావు

ఎగువ దాగరవలసకు బిటి రోడ్డు

రూ.2.81 కోట్లతో పనులు ప్రారంభం

ప్రజాశక్తి-సాలూరు

మండలంలోని కొత్తవలస పంచాయతీ పరిధిలో ఉన్న దిగువ దాగరవలస నుంచి ఎగువ దాగరవలసకు బిటి రోడ్డు నిర్మాణ పనులు గురువారం ప్రారంభమయ్యాయి. మూడు కిలోమీటర్ల పొడవున్న ఈ రోడ్డు నిర్మాణానికి 2.81 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి. ఈ మార్గంలో ఫూట్ రోడ్డు ఉండడం, రాతి కొండమీదుగా నిర్మాణం చేయాల్సి ఉండడంతో గురువారం పణుకుని పేల్చే పనులు ప్రారంభమయ్యాయి. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ రోడ్డు నిర్మాణానికి డిప్యూటీ సిఎం రాజన్నదొర చొరవ చూపి నిధులు మంజూరు చేయించారు. అభివృద్ధికి దూరంగా ఉన్న దాగరవలస గిరిజనులు ఇంతవరకు కాలినడకన మైదాన ప్రాంతంలోకి వచ్చేవారు. సర్పంచ్ ఎన్.ధర్మావతి, వైసిపి నాయకులు ఎన్.కళ్యాణ్ పట్టుబట్టి రోడ్డు నిర్మాణానికి డిప్యూటీ సిఎం రాజన్నదొరపై ఒత్తిడి పెంచారు.

డ్రిల్లింగ్ చేస్తున్న కార్మికులు

సంక్షేమం పేరిట ప్రజలపై భారాలు

మాజీ ఎమ్మెల్సీ డి.జగదీష్

బైక్ ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ డి.జగదీష్, మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు, నాయకులు

ప్రజాశక్తి -పార్వతీపురం రూరల్

సంక్షేమ పథకాల పేరుతో ప్రజలపై పెనుభారాలను ప్రభుత్వం మోపిందని మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ చెప్పారు. టిడిపి మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా గురువారం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొబ్బిలి చిరంజీవులుతో కలిసి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి ఈ ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ప్రకటించిన మేనిఫెస్టో ప్రజల్లోకి వెళ్లడంతో అనూహ్యమైన స్పందన లభిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల పేరిట అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు డొల్లతనంతో కూడుకున్నవని చెప్పారు. సిఎం జగన్ సంక్షేమ పథకాల అమలు పేరుతో ప్రజలపై విద్యుత్తు, బస్ ఛార్జీలు, ఇతర నిత్యావసర సరుకుల ధరలను పెంచి, పేదల బతుకులను దుర్భరం చేశారన్నారు. రాష్ట్రంలో పరిపాలన గాడి తప్పడంతో అన్ని వ్యవస్థలు నిర్వీర్యమై సామాన్యుల బతుకులు భారంగా మారాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిడిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

మేనిఫెస్టోతో మహిళల భవిష్యత్తుకు భరోసా

కురుపాం : రాష్ట్ర మహిళల భవిష్యత్తుకు భరోసానిచ్చేలా టిడిపి మేనిఫెస్టో ఉందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి టి.జగదీశ్వరి తెలిపారు. గురువారం కురుపాంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహానాడు వేదికగా మహిళలపై వరాల జల్లు కురిపించి మేనిఫెస్టో విడుదల చేసి, అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసే నాయకుడు చంద్రబాబు మాత్రమేనని చెప్పారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసిలు శనాపతి పావని, డొంకాడ మంగమ్మ, టిడిపి మహిళా నాయకులు వెంపటాపు భారతి, దాసరి కిరణ్మయి, వప్పంగి లావణ్య లత పాల్గొన్నారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఇన్‌ఛార్జి జగదీశ్వరి

ఘనంగా ఎమ్మెల్యే అలజంగి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- పార్వతీపురం రూరల్



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు జన్మదినోత్సవ వేడుకలు గురువారం సాయంత్రం ఆయన క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. పలు మండలాల నుంచి తరలివచ్చిన నాయకులు, ప్రజాప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ఆసుపత్రిలో ఎంపిపి మజ్జి శోభారాణి, జెడ్‌పిటిసి బలగ రేవతమ్మ, నాయకులు బంకూరు రవికుమార్, గుంప్రెడ్డి దామోదర్, మజ్జి చంద్రశేఖర్, యాండ్రాపు తిరుపతి, బొమ్మి రమేష్, భీమవరపు కృష్ణమూర్తి, బలగ నాగేశ్వరరావు రోగులకు పండ్లు, మిఠాయిలు అందజేశారు.

పార్వతీపురం టౌన్ : ఎమ్మెల్యే అలజంగి జోగారావు జన్మదినం సందర్భంగా గురువారం వైసిపి ఆధ్వర్యాన సేవా కార్యక్రమాలు చేపట్టారు. బెలగాం రైతుబజార్ దగ్గరలో ఉన్న నిరాశ్రయుల వసతి గృహంలో బియ్యం, కూరగాయలు, తదితర సామగ్రి అందజేశారు. నాలుగో వార్డులో కౌన్సిలర్ కోరాడ శ్యామలాదేవి, శ్రీనివాసరావు దంపతులు శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రజల మధ్య కేక్ కట్ చేసి, ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సుమారు 200 మందికి వస్త్ర, అన్నదానాలు చేశారు. కార్యక్రమాలలో వైసిపి నాయకులు కోరాడ చిట్టి, పి.శ్రీనివాసరావు, డి.రవి, ఎస్.నాయుడు, 17వ వార్డు ఇన్‌ఛార్జి గొల్లు పద్మావతి, కన్వీనర్ మరడాన తవిటినాయుడు, 21వ వార్డు కన్వీనర్ సామల లలిత కుమారి, సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస రావు, పాల్గొన్నారు.

ప్రారంభానికి సిద్ధంగా మండ సచివాలయం

ప్రజాశక్తి-గుమ్మలక్ష్మీపురం

మండలంలోని మండ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనం ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ప్రస్తుతం సచివాలయ సేవలను పశు వైద్య కార్యాలయ అదనపు భవనంలో నిర్వహిస్తున్నారు. ఇరుకైన గదుల మధ్య విధుల నిర్వహణకు కష్టంగా మారింది. మరోవైపు సచివాలయ సమీపంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం కూడా ప్రారంభానికి సిద్ధంగా ఉంది. నూతన భవనాలను వినియోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రారంభానికి సిద్ధంగా ఉన్న సచివాలయం నూతన భవనం

ఆటో, బైక్ ఢీ ; ముగ్గురికి తీవ్ర గాయాలు

గుమ్మలక్ష్మీ పురం : ఆటో, బైక్ ఢీకొన్న ఘటనలో ముగ్గురికి తీవ్రగాయాలు అయ్యాయి. మండలంలోని మండ గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. క్షతగాత్రులు బెల్లిడి, నేరేడువలస గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. బెల్లిడి నుండి రెళ్ల గ్రామానికి క్రికెట్ ఆటగాళ్లు ఆటోలో వెళ్తుండగా గుమ్మలక్ష్మీపురం నుండి నేరేడువలస గ్రామానికి వెళ్తున్న బైక్ ఢీకొట్టింది. వీరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం జిల్లాఆస్పత్రికి తరలించారు.

కుమార్తె జ్ఞాపకార్థం వాటర్ ట్యాంకు నిర్మాణం

ప్రజాశక్తి-గుమ్మలక్ష్మీపురం

అల్లారు ముద్దుగా పెంచుకున్న తమ కుమార్తె నైమిష అకాల మరణం చెందడంతో ఆమె జ్ఞాపకార్థం గుమ్మలక్ష్మీపురం ఆర్‌టిసి కాంప్లెక్స్ ఆవరణలో వాటర్ ట్యాంకు నిర్మించి ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండాలని నిర్ణయించారు. ప్రధానోపాధ్యాయులు గుడ్ల హరి దంపతులు. వారి కుమార్తె నైమిష జ్ఞాపకార్థం సుమారు రూ.2 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మించారు. దీనిని గుమ్మలక్ష్మీపురం సర్పంచ్ బి.గౌరీశంకర్‌రావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వాటర్ ట్యాంకు వల్ల కాంప్లెక్స్ కాలనీవాసులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. కాలనీలో ఐదు కుళాయిల ద్వారా 24 గంటలూ నీటి సరఫరా చేసేందుకు హరి మాస్టర్ దంపతులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి నిమ్మక శేఖర్, వైస్ సర్పంచ్ కిషోర్, మాజీ సర్పంచ్ ప్రేమానంద్, వైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు ఆనందరావు, వర్తక సంఘం అధ్యక్షులు విష్ణు ప్రసాద్, వైశ్య సంఘం ఉపాధ్యక్షులు కోరాడ మోహనరావు, కార్యదర్శి బి.శ్రీనివాసరావు, పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి జగన్నాథరతో, మహర్షి నాగరాజు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకును ప్రారంభిస్తున్న సర్పంచ్ గౌరీశంకర్‌రావు

ప్రజాశక్తి

ఎస్.కోట నియోజకవర్గ టిడిపి యువనేత

గొంప క్రిష్ణ

జన్మదినోత్సవ

ప్రత్యేక అనుబంధం

Advt. Feature
గురువారం 1-6-2023 | విజయనగరం జిల్లా | 12 పేజీలు

చంద్రబాబు ఆశీస్సులతోనే రాజకీయాల్లోకి..

"టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, లోకేష్‌తో ఉన్న సంబంధాలు ఈనాటివి కాదు. వారిద్దరితోనూ సుమారు పదేళ్లు ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయి. చంద్రబాబు ఆశీస్సులతోనే ఉద్యోగం వదిలి రాజకీయాల్లోకి వచ్చాను."

"జిల్లాకు సేవ చేయడం నాకు కొత్తకాదు. భౌతికంగా ఇక్కడ లేకపోయినా, వివిధ దేశాల్లో ఉంటూ చంద్రబాబు సూచన మేరకు తానా, జన్మభూమి ట్రస్టీ తదితరాల ద్వారా టిడిపి చేపట్టిన అభివృద్ధి, సామాజిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యాను."

- జన్మభూమి కో-ఆర్డినేటర్‌గా జిల్లాకు సేవ
- నిరుద్యోగ సమస్యను అధిగమించేందుకు జాబ్ ఏజెన్సీ
- ఎస్.కోటలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్
- రైతులకు వెన్నంటి ఉంటా
- త్వరలో శృంగవరపుకోటలో మకాం
- 'ప్రజాశక్తి'తో టిడిపి యువనేత గొంప క్రిష్ణ

ఇంటర్వ్యూ వివరాలు లోపలి పేజీల్లో

మా ముద్దుల బిడ్డకు జన్మదిన శుభాకాంక్షలు

సమాజ అభివృద్ధే ధ్యేయంగా అహర్నిశలు పేదల అభ్యున్నతి, కుటుంబ అభివృద్ధిని కాంక్షిస్తున్న మా ముద్దుల అబ్బాయి **గొంప క్రిష్ణ** నేడు జన్మదిన సందర్భంగా ఇవియే మా శుభాకాంక్షలు

తల్లిదండ్రులు :

గొంప సూర్యనారాయణ - శ్రీమతి అప్పలనరసమ్మ

మరియు కుటుంబ సభ్యులు

అంకజోస్యులపాలెం, వేపాడ మండలం, విజయనగరం జిల్లా

చంద్రబాబు ఆశీస్సులతోనే రాజకీయాల్లోకి

'టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, లోకేష్‌తో ఉన్న సంబంధాలు ఈనాటివి కాదు. వారిద్దరితోనూ సుమారు 10ఏళ్ల ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయి. చంద్రబాబు ఆశీస్సులతోనే ఉద్యోగం వదిలి రాజకీయాల్లోకి వచ్చాను' అని ఎస్.కోట టిడిపి నాయకులు (ఎన్ఆర్ఐ) గొంప క్రిష్ణ అన్నారు. జిల్లాకు సేవ చేయడం తనకు కొత్తకాదని, భౌతికంగా ఇక్కడ లేకపోయినా, వివిధ దేశాల్లో ఉంటూ చంద్రబాబు సూచన మేరకు తానా, జన్మభూమి ట్రస్ట్ తదితరాల ద్వారా టిడిపి చేపట్టిన అభివృద్ధి, సామాజిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యానని వివరించారు. నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను అధిగమించేందుకు జాబ్ ఏజెన్సీ ఏర్పాటు చేసి, దానికి అనుసంధానంగా ఎస్.కోటలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తానని చెప్పారు. ఇప్పటికే రైతులకు తన వంతు సహకారం అందిస్తున్నానని, త్వరలో ఎస్.కోటకు మకాం మార్చి నియోజకవర్గం ప్రజలందరికీ టిడిపి తరపున అందుబాటులో ఉంటానని వివరించారు. ఇటీవల తనను కలిసిన ప్రజాశక్తికి ఆయన ముఖాముఖీ ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆయన మాటల్లోనే....

– ప్రజాశక్తి, విజయనగరం ప్రతినిధి

చంద్రబాబు సిఎంగా ఉన్నప్పుడు మన రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ఎన్ఆర్ఐలకు పిలుపునిచ్చిన విషయం విధితమే. దీనికి ముందు నుంచీ విదేశీపెట్టుబడులు ఆకర్షించేందుకు ఇడిబి (ఎకనమిక్ డెలప్‌మెంట్ బోర్డు) ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో చంద్రబాబు అమెరికా వచ్చినప్పుడు స్థానిక ఎన్ఆర్ఐల సహకారం తీసుకునేవారు. తానా మాజీ అధ్యక్షులు, జన్మభూమి ఫౌండేషన్ ట్రస్టీ చైర్మన్ కోమటి జయరాం సూచన మేరకు చంద్రబాబు టూర్ ప్రోగ్రాం, వివిధ కంపెనీల సిఇఒల అపాయింట్‌మెంట్లు టీమ్‌తో కలిసి చూసేవాడిని.

2015-16 మధ్యలో బాబు అక్కడికి వచ్చినప్పుడు ఎపి అభివృద్ధికి ఎన్ఆర్ఐల సహకారం గురించి నాతో కూడా పంచుకున్నారు. బాబు పిలుపు మేరకు అమెరికాలో జన్మభూమి అనే నాన్ ప్రాఫిట్ సంస్థ ఏర్పాటు చేసి తద్వారా ఎపిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహకారం అందించాం. జన్మభూమి తరపున విజయనగరం జిల్లా జన్మభూమి కమిటీ కో-ఆర్డినేటర్‌గా పని చేశాను. నేను అమెరికాలో ఉన్నప్పటికీ తానాతోపాటు, దాని ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ఎన్జీఒలు, ఫౌండేషన్ల ద్వారా ఎపి అభివృద్ధికి నా వంతు సేవ చేసేందుకు ముందుకు కదిలాను. ముఖ్యంగా జన్మభూమి కమిటీ కో-ఆర్డినేటర్‌గా ప్రభుత్వ ప్రైవేటు పార్టనర్‌షిప్ పద్ధతిలో డిజిటల్ క్లాస్‌రూమ్స్, మౌలిక సదుపాయాలు కల్పించాం. ఈ విధంగా జిల్లాకు చెందిన అందరు ఎన్ఆర్ఐలను వ్యక్తిగతంగా కూడా కలిసి వారు చదువుకున్న స్కూళ్లతోపాటు వారి ప్రాంతంలోని ఇతర స్కూళ్లలోనూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాను. అప్పట్లోనే తన సొంత ప్రాంతమైన ఎస్.కోట నియోజకవర్గంలోని అన్ని స్కూళ్లను శక్తిమేర అభివృద్ధి చేసేందుకు పాటుపడ్డాను.

మరోవైపు వైజాగ్ వాలంటీర్స్ అనే ఎన్‌జిఒ, గౌతు లచ్చన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖనగరంలోని నరవలో అనాథ ఆశ్రమాన్ని ఏర్పాటు చేశాం. కరోనా సమయంలో విజయనగరం, విశాఖపట్నం ప్రాంతాల్లో సేఫ్టీ కిట్స్, మెడికల్ కిట్స్, మా గ్రామంతోపాటు గిరిజన గ్రామాల్లో నిత్యవసర సరుకులు వంటివి విస్తృతంగా పంపిణీ చేశాం.

(తరువాయి 3లో)

పార్టీ విజయమే ప్రధాన ధ్యేయం

టిడిపి వేపాడ మండల అధ్యక్షులు గొంప వెంకటరావు

ప్రజాశక్తి-వేపాడ

నియోజకవర్గంలో టిడిపి విజయమే తమ ప్రధాన లక్ష్యమని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గొంప వెంకటరావు తెలిపారు. టిడిపి నియోజకవర్గ నాయకులు, తానా సభ్యులు గొంప క్రిష్ణ జన్మదిన వేడుకల సందర్భంగా ప్రజాశక్తి తీసుకొచ్చిన ప్రత్యేక సంచికకు వెంకటరావు ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆయన మాటల్లోనే...

టిడిపి ఆవిర్భావం నుంచి నుంచి వేపాడ మండలం పార్టీకి కంచుకోటగా నిలిచింది. ఎమ్మెల్యే ఎన్నికల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పార్టీకి ఆదరణ లభించింది. 2019 ఎన్నికల్లో టిడిపి నియోజకవర్గ నాయకత్వం గ్రామస్థాయిలో, మండల స్థాయిలో కష్టపడి పనిచేసేవారిని విస్మరించింది. అందుకే ఎమ్మెల్యే స్థానాన్ని కోల్పోయాం. ప్రస్తుతం అధిష్టానం ఆదేశం మేరకు గొంప క్రిష్ణ... నియోజకవర్గంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి నూటికి నూరు శాతం కృషి చేస్తున్నారు. గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయడం, యువకులకు పార్టీ విధానాలు వివరించడమే కాకుండా ప్రతి గ్రామంలోనూ పార్టీ సైనికులను తయారు చేయడంపై ప్రత్యేక దృష్టిపెట్టారు. మండలంలోని ప్రజలందరికీ అవసరమైన సదుపాయాల కల్పనకు, శాశ్వతమైన పనులు చేపట్టడానికి ఆయనకు ఒక ప్రణాళిక ఉంది. గ్రామాల్లో తాగునీటి సమస్య ఏ విధంగా పరిష్కరించాలో, అందుకు తగిన వనరులు ఎలా సమకూర్చుకోవాలో, గ్రామాల్లో లింకు రోడ్లు వేయడం.. ఇలా అన్ని సౌకర్యాల కల్పనపై ప్రణాళిక రూపొందించుకుని ముందుకెళ్తున్నారు. అన్నింటికంటే విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రభుత్వ విద్యాలయాలకు, వసతిగృహాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఆయన సొంత నిధులు వెచ్చించారు. నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. రైతులకు రక్షణ పనిముట్లు పంపిణీ చేశారు. అలాంటి గొంప క్రిష్ణకు అందరూ మద్దతిచ్చి, ఎమ్మెల్యేగా గెలిపించి, శాసనసభకు పంపిస్తే శృంగవరపుకోట నియోజకవర్గ రూపురేఖలు మారుస్తారనే నమ్మకముంది.

గొంప క్రిష్ణతోనే అభివృద్ధి

శృంగవరపుకోట నియోజకవర్గంలో టిడిపి యువ నాయకుడు గొంప క్రిష్ణతోనే పార్టీ అభివృద్ధి చెందుతుంది. నియోజక వర్గంలో పూర్వవైభవం సాధిస్తుంది. టిడిపి అధినేత చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయడానికి గొంప క్రిష్ణ శక్తివంచన లేకుండా శ్రమిస్తున్నారు. మరోవైపు రైతులకు, ప్రజలకు, విద్యార్థులకు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. గొప్ప కృష్ణ చేస్తున్న సేవా కార్యక్రమాలు పార్టీ విజయానికి దోహదపడమే కాకుండా టిడిపి చేపట్టే కార్యక్రమాల పట్ల యువత ఆకర్షితులవుతున్నారు. అలాంటి వ్యక్తికి నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు సహకారం అందించాలి. అప్పుడే వచ్చే ఎన్నికల్లో శృంగవరపుకోట నియోజకవర్గంలో పార్టీ జెండా ఎగురవేయగలం. ఆ దిశగా ఇప్పటి నుంచే కృషి చేయాలి.

– గొర్లె నాగరాజు,
బల్లంకి మాజీ సర్పంచ్, వేపాడ మండలం

యువతకే టిడిపి పెద్దపీట

టిడిపి జామి మండల అధ్యక్షులు లగుడు రవికుమార్

ప్రజాశక్తి – జామి

తెలుగుదేశం పార్టీ అధిష్టానం యువతకు పెద్దపీట వేస్తుందని టిడిపి జామి మండల అధ్యక్షులు లగుడు రవికుమార్ తెలిపారు. టిడిపి నియోజకవర్గ నాయకులు, తానా సభ్యులు గొంప క్రిష్ణ జన్మదిన వేడుకల సందర్భంగా ప్రజాశక్తి తీసుకొచ్చిన ప్రత్యేక సంచికకు రవికుమార్ ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆయన మాటల్లోనే...

శృంగవరపుకోట నియోజకవర్గం టిడిపికి కంచుకోట. కానీ నియోజకవర్గంలో గత నాయకత్వం ప్రత్యర్థులకు అనుకూలంగా వ్యవహరించింది. అదే నేడు టిడిపి కేడర్‌ని కలకలం సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో టిడిపి అధినేత అర్హులైన వారికి టిక్కెట్ ఇవ్వాలని ఆశిస్తున్నాం. తానా సభ్యులుగా పార్టీ నాయకత్వంతో మంచి సంబంధాలు ఉన్న గొంప క్రిష్ణ ప్రజా సేవలో ప్రత్యేక శైలిని కనబరుస్తారని నమ్మకంతో ఆయనకు మద్దతుగా నిలుస్తున్నాం. నాన్న లగుడు సింహాద్రి.. మండలంలో నాయకులు, కార్యకర్తలను క్రమశిక్షణతో అందరినీ సమన్వయం చేసేవారు. ఆయన రాజకీయ అనుభవంలో మన స్థాయి తక్కువైనప్పటికీ, కొంతలో కొంతైనా టిడిపికి అండగా ఉండి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్న అంకిత

భావంతో పని చేస్తున్నాము. క్రిష్ణ యువకుడు కావడం, ప్రజాసేవే లక్ష్యంతో రాజకీయాల్లోకి రావడం ఈ ప్రాంత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారనే నమ్మకం ఉంది. నియోజకవర్గంలో పార్టీని గెలిపించే విషయంలో రాజీపడబోం. మండల నాయకులు, కార్యకర్తలకు అదే చెబుతున్నాను. ఇప్పటికైనా టిడిపిని బలోపేతం చేసేందుకు అంతా కలిసికట్టుగా పని చేయాలి. గొంప క్రిష్ణ నాయకత్వాన్ని బలపరచి, ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నది మా దృఢ సంకల్పం.

నిస్వార్థ ప్రజా సేవకుడు గొంప

టిడిపి విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రాయవరపు చంద్రశేఖర్

ప్రజాశక్తి-శృంగవరపుకోట

నిస్వార్ధ ప్రజా సేవకుడు గొంప క్రిష్ణ అని టిడిపి విశాఖ పార్లమెంటరీ నియోజక వర్గ ఉపాధ్యక్షులు రాయవరపు చంద్రశేఖర్ తెలిపారు. టిడిపి శృంగవరపుకోట నియోజకవర్గ నాయకులు గొంప క్రిష్ణ జన్మదినం సందర్భంగా 'ప్రజాశక్తి' ప్రత్యేక సంచికకు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆయన మాటల్లోనే..

తానా ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గానికి పరిచయమైన గొంప క్రిష్ణ తక్కువ సమయంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలు పొందారు. నిరంతరం సేవా కార్యక్రమాలు చేసే వ్యక్తి ఈ నియోజకవర్గ ప్రజలకు కూడా ఎంతో అవసరం. సాయమనగానే వెంటనే స్పందించే గొప్ప మనసున్న నాయకుడు. అటువంటి వ్యక్తి వెన్నంటి ఉండి ఆయన సేవా కార్యక్రమాలలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉంది. రానున్న రోజులలో గొంప క్రిష్ణను నియోజకవర్గ ప్రజలు ఒక ఉన్నత స్థానంలో నిలబెడతారని ఆశిస్తున్నాం.

రైతులకు అండగా నిలిచారు

తానా సభ్యులుగా ఉన్నప్పటి నుంచే గొంప క్రిష్ణ సేవా కార్యక్రమాలు చేపడు తున్నారు. రైతులకు అండగా నిలిచారు. గ్రామాల్లో ఉత్సవాలు నిర్వహిస్తే సహకారం అందించారు. ఎవరైనా అనారోగ్యం బారిన పడితే నేనున్నానంటూ సాయం చేశారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆపదలో అండగా నిలుస్తున్నారు. కేవలం మా మండలానికే పరిమితం కాకుండా, నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. రాజకీయాల్లోకి రాకముందే ఆయన ప్రజలకు చేరువయ్యారు. అలాంటి సేవాగుణం ఉన్న నాయకుడు రాజకీయాల్లోకి వస్తే ఇంకా సేవ చేసే అవకాశముంటుంది. అలాంటి వ్యక్తికి ప్రజలంతా మద్దతివ్వాలి.

– సిరికి రమణ, టిడిపి నాయకులు, ఆతవ, వేపాడ మండలం

పేదలు మెడికల్ సర్జరీలకు ఆర్థికంగా సహకారం అందించాం. వైజాగ్ వాలంటీర్స్‌తో కలిసి పలుచోట్ల ఆక్సిజన్‌ప్లాంట్లు ఏర్పాటు చేశాం. 5వేల భవన నిర్మాణ కార్మిక కుటుంబాలకి రోజూ 3వేల ఫుడ్ ప్యాకెట్లు పంపిణీ చేశాం. 'సేవ్ అమరావతి' అంటూ టిడిపి ఇచ్చిన పిలుపు మేరకు రాజధాని రైతులకు రూ.6కోట్ల ఆర్థిక సహకారాన్ని అందించాం. సుదీర్ఘకాలం సాగిన రాజధాని రైతుల పాదయాత్రలో అడుగడుగునా ఎన్ఆర్ఐల సహకారం ఉంది. ఇందులో కీలకపాత్ర పోషించే అవకాశం నాకు లభించింది. ఇలా అప్పటి చంద్రబాబు ప్రభుత్వానికి సహకరించడంతోపాటు మేము చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలకు నారా లోకేష్ కూడా ఫిదా అయ్యారు. మరోవైపు అంగన్‌వాడీ కేంద్రాలు, శ్మశానవాటికల్లో సదుపాయాల కల్పనకు తమవంతు సహకారం అందిస్తున్న సమయంలో లోకేష్‌తోవున్న సంబంధాలు మరింతగా మెరుగుపడ్డాయి. 2022లో మన రాష్ట్రానికి వచ్చినప్పుడు చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశాను. తాము చేపట్టిన కార్యక్రమాలపై చర్చ జరుగుతుండగానే 'కృష్ణా నువ్వు ఎస్.కోట ప్రాంతంలో పార్టీ తరపున పనిచేయాలి' అని బాబు సూచించారు. పెద్దాయన మాటను శిరోధార్యంగా భావించి నా సొంత నిధులతోనే పార్టీ తరపున సేవా కార్యక్రమాలు మొదలుపెట్టాను. తొలుత 3వేలమంది పేద రైతులకు సేఫ్టీ కిట్లు, 300 స్ప్రేయింగ్ మిషన్లు పంపిణీ చేశాను. ఎస్.కోట నియోజకవర్గంలోని టెన్త్, ఇంటర్ విద్యార్థులందరికీ పరీక్షా సమయంలో అవసరమైన పెన్నులు, పెన్సిళ్లు, ప్లాంక్స్, స్టడీమెటీరియల్ పంపిణీ చేశాము. చంద్రబాబు సూచన మేరకు స్థానికంగా ఉండాలని కూడా నిర్ణయం తీసుకున్నాను.

నిరుద్యోగ సమస్యను అధిగమించేందుకు కృషి

తాను నిర్ణయించుకున్న ప్రకారం నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను అధిగమించేందుకు నా వంతు కృషి చేస్తాను. ఇప్పటికే నిరుద్యోగం తాండవిస్తోంది. దీంతో, సగటు కుటుంబానికి సరైన తిండి, బట్ట, గూడు వంటివి కూడా కరువయ్యాయి. వీటిని అధిగమించాలంటే కేవలం ప్రభుత్వ పథకాలు సరిపోదు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. దీన్ని దృష్టిలోపెట్టుకుని నియోజకవర్గంలోని యువతీ, యువకులకు వారి అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వీలుగా సొంతంగా జాబ్ ఏజెన్సీ ఏర్పాటు

చేయాలని భావిస్తున్నాను. తద్వారా వివిధ కంపెనీలతో మాట్లాడి, వారికి అవసరమైన ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహిస్తాను. ప్లేస్‌మెంట్ వచ్చే విధంగా వారిని తీర్చిదిద్దేందుకు కృషిచేస్తాను. ఇందుకనుగుణంగా ఎస్.కోటలో స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నాను. ఈ విషయంలో వివిధ మల్టీ నేషనల్ కంపెనీలతో నాకున్న పరిచయాలను ఉపయోగించుకోవాలని భావిస్తున్నాను. గిరిజన ప్రాంతంలో విద్య, వైద్యం, తాగునీటి సదుపాయాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. వీటిని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చేందుకు కృషిచేస్తాను. వీటితోపాటు ఎస్.కోట పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు కృషిచేస్తాను. తరతరాలు మారుతున్నా గ్రామాల స్థితిగతులు మారడం లేదు. ఇప్పటికీ చాలా గ్రామాల్లో కనీస సదుపాయాలు లేవు. ముఖ్యంగా విద్య, వైద్యం, రహదారి సదుపాయాలు లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. ఎంతోకొంత అభివృద్ధి చెందాయంటే అది టిడిపి హయాంలోనే. సమాజం మారాలంటే సామాజికంగా, ఆర్థికం, రాజకీయంగా పెద్దమార్పురావాల్సి ఉంది. రానున్న ఎన్నికల్లో ఎస్.కోట నుంచి పోటీ చేసేందుకు అవకాశం లభిస్తుందని గట్టిగా నమ్ముతున్నాను. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా స్థానికంగా ఉండి, పుట్టిపెరిగిన ప్రాంతం అభివృద్ధికి పాటుపడాలని నిర్ణయించుకున్నాను.

గొంప క్రిష్ణ బయోడేటా

పేరు : గొంప క్రిష్ణ
పుట్టిన తేదీ : 01.06.1981
భార్య : రమాదేవి, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్
పిల్లలు : కుమార్తె (నందిని 9వ తరగతి), కుమారుడు దేవాన్ష్ (5వ తరగతి)
స్వగ్రామం : అంకాజ్యోష్యులపాలెం
తల్లిదండ్రులు : గొంప సూర్యనారాయణ, అప్పలనర్సమ్మ
సోదరుడు, సోదరి : వెంకట్, వెంకటలక్ష్మి
తల్లిదండ్రుల వృత్తి : పేద వ్యవసాయ కుటుంబం

విద్యార్హతలు

- 5వ తరగతి వరకు : కెవిఎన్ కన్నతల్లి విద్యానికేతన్, లంకవానిపాలెం, కె.కోటపాడు మండలం, ఉమ్మడి విశాఖ జిల్లా
- 6 నుంచి 7వ తరగతి వరకు : ఎస్‌వివిఆర్ ప్రైవేట్ రెసిడెన్షియల్ స్కూల్, జమ్మాదేవిపేట
- 8వ తరగతి : జిల్లా పరిషత్ హైస్కూల్, కోరుకొండ
- 9, 10వ తరగతులు : ఆర్‌సిఎం స్కూల్, కొత్తవలస
- ఇంటర్ : విశాఖ డెయిరీ జూనియర్ కాలేజీలో ఎంపిసి, షీలానగర్
- డిగ్రీ : ఆంధ్ర యూనివర్శిటీ (బిఎస్)
- ఎంఎస్ : స్టార్డ్ ఫర్డ్ యూనివర్సిటీ (అమెరికా, వర్జీనియా)

ఉద్యోగాలు

- 2006లో బెంగళూరులోని ఐబిఎం సాఫ్ట్‌వేర్ కంపెనీ
- 2009లో మలేషియాలోని సైబర్ జయ కంపెనీ
- 2011లో థాయ్‌లాండ్‌లోని ఎస్‌ఎపి కంపెనీ
- 2012 నుంచి అమెరికాలోని వివిధ సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో..

ప్రజాసేవలో ముందంజ

జామి జెడ్‌పిటిసి మాజీ సభ్యులు బండారు పెదబాబు

ప్రజాశక్తి – జామి

టిడిపి నియోజకవర్గ నేత, ఎన్ఆర్ఐ గొంప క్రిష్ణ ప్రజాసేవలో ముందున్నారని జామి జెడ్‌పిటిసి మాజీ సభ్యులు బండారు పెదబాబు అన్నారు. క్రిష్ణ జన్మదిన వేడుకల సందర్భంగా ప్రజాశక్తి తీసుకొచ్చిన ప్రత్యేక సంచికకు పెదబాబు ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆయన మాటల్లోనే...

గొంప క్రిష్ణ రాజకీయాల్లోకి రాకముందే ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన వ్యక్తి. తానా సభ్యులుగా ఇప్పటికే నియోజకవర్గంలోని ఐదు మండలాల రైతులకి వ్యవసాయ పనిముట్లు అందజేశారు. అమెరికాలో స్థిరపడిన ఆయన వెయ్యి మంది జీవితాలు మెరుగుపరిచే లక్ష్యంతో ఇప్పటికే అనేక మంది యువతకు చదువు కోసం ప్రోత్సాహకాలు అందిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగ ప్రవేశ పరీక్షలు పుస్తకాలు అందించడంతో పాటు ఫీజులు, శిక్షణ వంటి కార్యక్రమాలు చేస్తున్నారు. తాను పని చేస్తున్న తానా సభ ద్వారా శృంగవరపుకోట పట్టణంలో అన్ని వసతులు కలిగిన ఆస్పత్రి కట్టాలని లక్ష్యం పెట్టుకున్నారు. రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. అటువంటి వ్యక్తికి శాసన సభ్యులుగా పోటీ చేసే అవకాశం ఇస్తే, తప్పక ప్రజలు ఆదరిస్తారని ప్రగాఢ నమ్మకం ఉంది.

15 ఏళ్లుగా ప్రజాసేవలో క్రిష్ణ

తెలుగు మహిళా నియోజకవర్గ అధ్యక్షులు గుమ్మడి భారతి

ప్రజాశక్తి-వేపాడ

శృంగవరపుకోట నియోజకవర్గంలో టిడిపి యువ నాయకులు గొంప క్రిష్ణ 15 ఏళ్లుగా ప్రజా సేవ చేస్తున్నారని తెలుగు మహిళా నియోజకవర్గ అధ్యక్షులు గుమ్మడి భారతి తెలిపారు. టిడిపి నియోజకవర్గ నాయకులు, తానా సభ్యులు గొంప క్రిష్ణ జన్మదిన వేడుకల సందర్భంగా ప్రజాశక్తి తీసుకొచ్చిన ప్రత్యేక సంచికకు భారతి ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆమె మాటల్లోనే...

15 ఏళ్లుగా టిడిపి బలోపేతానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోనూ గొంప క్రిష్ణ పర్యటిస్తున్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పలు సేవా కార్యక్రమాలు చేస్తూ గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేశారు. చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయడమే ప్రధాన లక్ష్యంగా నిర్విరామంగా కృషి చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో శృంగవరపుకోట నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ప్రజా సేవలో పరితపిస్తున్న గొంప క్రిష్ణకే మహిళలంతా మద్దతివ్వాలి.

జననేతకు జన్మదిన శుభాకాంక్షలు
స్నేహశీలి, నిగర్వి, విద్యా వంతుడు,
సమాజ అభివృద్ధే ధ్యేయంగా అహర్నిశలు
పేదల అభ్యున్నతి కోసం కృషిచేస్తున్న
మా యువ నాయకుడు
గౌ॥ శ్రీ గొంప క్రిష్ణ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY
గొరపల్లి రాము
కొత్తవలస మండల
టిడిపి అధ్యక్షులు
శ్రీమతి గొరపల్లి వేలంగిణీ సుజాత
విశాఖ పార్లమెంట్ టిడిపి మహిళ
అధికార ప్రతినిధి
తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు
మరియు మండల ప్రజలు - కొత్తవలస మండలం

ఉద్యోగం వదిలి.. ప్రజాసేవలోకి

బైక్ ర్యాలీలో పాల్గొన్న యువతనేత గొంప క్రిష్ణ

పేదరికంలో పుట్టి... ఎన్నారైగా ఎదిగి... రాజకీయ రంగప్రవేశం

టిడిపి నేత గొంప క్రిష్ణ ప్రస్థానం

ఉద్యోగం వచ్చే వరకు అది ఓ పేద రైతు కుటుంబం. కుటుంబాన్ని నెట్టుకురావడమే తల్లిదండ్రులకు కష్టతరం. అటువంటి కుటుంబంలో పుట్టిన ఓ వ్యక్తి ఉద్యోగంలో చేరిన రెండేళ్లకే గంటకు రూ.వేల ఆదాయం. ఒకే వారంలో రెండు దేశాల్లో ఉద్యోగాలు. విమాన ఛార్జీలు, కారు అద్దెలు, బంగ్లా సదుపాయాలు అన్నీ ఆయా కంపెనీలవే. డబ్బుకు కొదవలేదు. ఆస్తులు, అంతస్తులకు తిరుగు లేదు. కానీ, ఇప్పుడు డబ్బు మాత్రమే సర్వస్వం కాదంటున్నారు ఆ యువకుడు. తాను పుట్టిపెరిగిన ప్రాంతానికి శ్రీమంతుడు కావాలనుకున్నాడో ఏమో. ఏకంగా ఉద్యోగం వదిలి ప్రజాసేవకు అంకితమయ్యాడు. చంద్రబాబు ఆశీస్సులతో టిడిపి తరపున ఎస్.కోట నియోజకవర్గంలో సేవాకార్యక్రమాలు చేపడుతున్నాడు. ఇటీవల కాలంలో పార్టీ కార్యక్రమాలు కూడా చురుకుగా నిర్వహిస్తూ అందరి మన్ననలూ పొందుతున్నాడు. ఆయనే గొంప క్రిష్ణ.

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

వేపాడ మండలం అంకాజ్యోష్యులపాలేనికి చెందిన గొంప సూర్యనారాయణ, అప్పలనర్సమ్మల పెద్దకొడుకు గొంప క్రిష్ణ. ఉన్న రెండెకరాలు సాగుచేయడానికి నీరులేక కూలీ నాలీ చేసుకుని కుటుంబాన్ని నెట్టుకొచ్చారు ఆ తల్లిదండ్రులు. అయినా సరే... చదువు విలువ తెలుసుకున్న ఆ తల్లిదండ్రులు తమ రెక్కల కష్టంతో క్రిష్ణను మాత్రం ఉన్నత చదువు వరకు చదివించారు. మెరుగైన విద్యను అందించాలనే తపనతో ఎన్నో స్కూళ్లు, కాలేజీల్లో మార్పు చేశారు. తల్లిదండ్రుల కష్టనష్టాలు చూస్తున్న కృష్ణలో ఏదో సాధించాలనే కసి పట్టుదల పెరిగింది. చివరకు డిగ్రీ చదువుతుండగానే ఉద్యోగ వేట మొదలైంది. అటువంటి ప్రయత్నంలోనే బెంగళూరులోని ఐబిఎం సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం లభించింది. ఆ తరువాత మెరుగైన వేతనం కోసం మలేషియాలోని సైబర్ జయ ప్రాంతంలో చేరారు. ఆ తరువాత అది చాలదన్నట్టు థాయ్‌లాండ్‌లోని sap కంపెనీ, 2012 నుంచి అమెరకాలోని వివిధ వివిధ సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఎదురు లేని ఉద్యోగాలు సాధించారు. ఈ క్రమంలోనే ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను కులాంతర వివాహం చేసుకున్నారు. తన కొడుకు ఉన్నత స్థాయిలో ఉండడం తల్లిదండ్రుల ఆనందానికి అవధుల్లేవు. ఆ కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకుంది. ఈలోపు గ్రామంలో సొంత ఇల్లు నిర్మించుకుని, అప్పుడప్పుడూ గ్రామానికి వచ్చిపోతున్న కుటుంబానికి క్రిష్ణ ఆపద్బాంధవుడిగా ఉంటున్నారు. 2006 నుంచి 2022 వరకు దేశ, విదేశాల్లో ఎన్నో ఉద్యోగాలు చేశారు. బెంగళూరులో ఉద్యోగంలో చేరినంత వరకూ స్వగ్రామంలోని పూరిపాకలోనే నివాసం. ఆ తరువాత ఆర్థిక పరిస్థితులు మెరుగుపడడంతో గ్రామంలో సొంతంగా పక్కాఇళ్లు కట్టుకున్నారు. సింగపూర్ సహా సౌత్ ఈస్ట్‌లో సుమారు పది దేశాల్లో ఉద్యోగాలు చేశారు. అమెరికాలోని 16రాష్ట్రాల్లో వివిధ జాబ్‌లు చేశారు.

జిఆర్‌సి అనే గవర్నెన్స్ రిస్క్ అండ్ కంప్లైంట్ ఆడిటింగ్ ఉద్యోగం చేస్తున్న సమయంలో సోమ, మంగళవారాల్లో మలేషియాలోనూ, బుధ, గురువారాల్లో థాయ్‌లాండ్ పనిచేసిన రోజులు ఉన్నాయి. కన్సల్టింగ్ జాబ్ కావడంతో ఎక్కువ దేశాల్లో పనిచేసేందుకు అవకాశం లభించింది. క్రిష్ణకు టాలెంట్ ఉండడంతో ఉద్యోగాలు, మెరుగైన వేతనాలకు కొదవలేదు. డబ్బులు గడిస్తున్నా పుట్టిన ఊరిని, పెరిగిన ప్రాంతాన్ని మిస్సవుతున్నాననే వెలితి మాత్రం వేధిస్తూనే ఉంది. సరిగ్గా ఇటువంటి ప్రయత్నంలోనే జన్మభూమి సంస్థ తరపున ఆంధ్రప్రదేశ్‌లో చేపడుతున్న కార్యక్రమాల్లో భాగస్వామ్యమయ్యారు. కార్యక్రమాల్లో కాస్త చురుకుగా వ్యవహరిస్తుండడంతో తానాతోపాటు దాని పరిధిలో ఏర్పాటు చేసిన జన్మభూమి ఎన్‌జిఒ సహా పలు స్వచ్ఛంద సంస్థల్లో కీలకబాధ్యతలు లభించాయి. జన్మభూమి ఎన్‌జిఒ తరపున విజయనగరం జిల్లా కో-ఆర్డినేటర్‌గా నియమితులయ్యారు. జిల్లాకు ఎన్నో రకాలుగా సేవాకార్యక్రమాలు నిర్వహించారు. విశాఖలోనూ అనేక కార్యక్రమాలు నిర్వహించారు. విదేశీపెట్టుబడులు ఆకర్షణలో భాగంగా చంద్రబాబు అమెరికా వెళ్లినప్పుడల్లా జన్మభూమి సంస్థ తరపున క్రిష్ణ సంపూర్ణ సహకారం అందించేవారు. చివరకు సేవ్ అమరావతి పేరిట రాజధాని రైతులు చేపట్టిన పాదయాత్రకు, నిరసన దీక్షలకు కూడా జన్మభూమి తరపున క్రిష్ణ చేతులమీదుగానే సహకారం అందించారు. దీంతో, ఎన్నారైల అవసరం వచ్చినప్పుడల్లా చంద్రబాబు అమెరికాలో ఉంటున్న కృష్ణను సంప్రదించడం మొదలైంది. క్రిష్ణ నిబద్ధత, క్రమశిక్షణను గుర్తించిన చంద్రబాబు ఎస్.కోటలో ఉంటూ పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. దీంతో, తాను పుట్టిపెరిగిన ఊరు, ప్రాంతానికి సేవచేయాలన్న కోరిక నెరవేరింది. ఇప్పటికే ఉద్యోగం వదిలి వచ్చారు. ఓవైపు వ్యక్తిగతంగా సామాజిక, సేవా కార్యక్రమాలు చేపడుతూనే, పార్టీ పరంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రైతాంగం, మహిళలు, యువత, విద్యార్థులు తదితర రంగాలకు చెందిన ప్రజానీకం నుంచి మన్ననలు పొందుతున్నారు.

కుటుంబ సభ్యులతో గొంప కృష్ణ

విజన్ ఉన్న నేత

బానాది ఎంపిటిసి సభ్యులు గొంప తులసి

ప్రజాశక్తి-వేపాడ

రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకు ఒక విజన్ ఉందని బానాది ఎంపిటిసి సభ్యులు గొంప తులసి తెలిపారు. పార్టీ అధినేత స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన నియోజకవర్గ నాయకులు గొంప క్రిష్ణకు నియోజకవర్గ అభివృద్ధిపై ఓ ప్రత్యేక ప్రణాళిక ఉందన్నారు. టిడిపి నియోజకవర్గ నాయకులు, తానా సభ్యులు గొంప క్రిష్ణ జన్మదిన వేడుకల సందర్భంగా ప్రజాశక్తి తీసుకొచ్చిన ప్రత్యేక సంచికకు తులసి ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆమె మాటల్లోనే...

మండలంలో బానాది, బల్లంకి, ఎం.సింగవరం గ్రామాల ప్రజలు సుమారు 15 ఏళ్లుగా మమ్మల్ని ఆదరిస్తున్నారు. టిడిపి తరుపున ఎంపిటిసిగా అధిక మెజార్టీతో ఎన్నుకున్నారు. కాంగ్రెస్, టిడిపి, వైసిపి.. ఏ పార్టీ అధికారంలో ఉన్నా స్థానికంగా టిడిపికి మద్దతిస్తున్నారు. నా శాయశక్తులా అభివృద్ధి పనులు చేపట్టేందుకు, అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నాను. ప్రస్తుతం శృంగవరపుకోట నియోజకవర్గ యువ నాయకులు గొంప క్రిష్ణ ఆదేశం మేరకు మండలంలో పార్టీ బలోపేతానికి పనిచేస్తున్నాను. నియోజకవర్గంలో గొంప క్రిష్ణను ఎమ్మెల్యేగా గెలిపించి, రాష్ట్రంలో చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసేందుకు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలి. నిత్యం ప్రజలతో మమేకమవుతూ, ప్రజా సేవ చేస్తున్న గొంప క్రిష్ణను ప్రజలంతా ఆదరించాలి.

గొంప క్రిష్ణతోనే నియోజకవర్గ అభివృద్ధి

టిడిపి సీనియర్ నాయకులు శంకరరావు

ప్రజాశక్తి - లక్కవరపుకోట

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలో యువతకు బంగారు భవిష్యత్తు ఉండినట్లే.. శృంగవరపుకోట నియోజకవర్గ అభివృద్ధి కూడా యువనేత గొంప క్రిష్ణతోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెదిరెడ్ల శంకరరావు అన్నారు. టిడిపి శృంగవరపుకోట నియోజకవర్గ యువ నేత గొంప క్రిష్ణ పుట్టినరోజు సందర్భంగా 'ప్రజాశక్తి' ప్రత్యేక సంచికకు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆయన మాటల్లోనే..

యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. రాష్ట్రంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది టిడిపి పాలనలోనే. ప్రస్తుతం వైసిపి పాలనలో అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయి. యువ నేత గొంప క్రిష్ణను నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిపించి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యం. ఆ దిశగా ఇప్పటినుంచే కృషి చేస్తున్నాం. నియోజకవర్గ వ్యాప్తంగా రైతుల కోసం వ్యవసాయ కిట్లు, రక్షణ పరికరాలు, విద్యార్థులు పరీక్షలు రాసేందుకు సామగ్రి, గ్రంథాలయాలకు పుస్తకాలు పంపిణీ చేశారు. అగ్ని ప్రమాద బాధితులను ఆదుకునే విధానం, పేదలకు దుస్తులు, నిత్యావసర సరుకులు, రోగులకు ఆహార పదార్థాలు అందజేత వంటి అనేక సేవా కార్యక్రమాలు చేసిన ఘనత గొంప క్రిష్ణకు సొంతం. గడిచిన 15 సంవత్సరాల నుండి టిడిపి తరపున నియోజకవర్గ ప్రజలకు అనేక సేవలు అందిస్తున్నారు. ఏదేమైనప్పటికీ యువనేత గొంప క్రిష్ణ ఎమ్మెల్యే కావాలని నియోజకవర్గ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

జననేతకు
జన్మదిన
శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY
నిరాడంబరులు, నిస్వార్థపరులు,
స్నేహశీలి, నిగర్వి, విద్యా వంతుడు,
సమాజ అభివృద్ధే ధ్యేయంగా అహర్నిశలు
పేదల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న
మా యువ నాయకుడు
గౌ॥ శ్రీ గొంప క్రిష్ణ గారికి
జన్మదిన
శుభాకాంక్షలు
టిడిపి నాయకులు -ఎల్.కోట
పెదిరెడ్ల శంకరరావు
విశాఖ పార్లమెంట్ బిసి సెల్ సెక్రటరీ
జక్కన కన్నబాబు
మాజీ ఎంపిటిసి, కళ్లేపల్లి
జక్కన పవన్
టిడిపి నాయకులు, కళ్లేపల్లి
శ్రీను
టిడిపి సీనియర్ నాయకులు, పూడివానిపాలెం
బతి రమణ
టిడిపి సీనియర్ నాయకులు, భూమిరెడ్డిపాలెం
బెహరా భాస్కరరావు
టిడిపి సీనియర్ నాయకులు, పోతంపేట
దన్నిన అప్పారావు
టిడిపి సీనియర్ నాయకులు, పోతంపేట
దుక్క వెంకటరావు
టిడిపి సీనియర్ నాయకులు, కిత్తన్నపేట
దుక్క శంకరరావు
టిడిపి సీనియర్ నాయకులు, కిత్తన్నపేట
తోనంగి రమణ
సీనియర్ నాయకులు, కొత్తగంగుబూడి
దుడ్డు అప్పలనాయుడు
మాజీ సర్పంచ్, వీరభద్రపేట
శ్రీనివాసరావు మాస్టర్
సీనియర్ కార్యకర్త, వీరభద్రపేట
కొట్యాడ అప్పలనాయుడు
టిడిపి సీనియర్ నాయకులు, కొట్యాడ
గొలగాని అప్పలనాయుడు
సీనియర్ నాయకులు, కొత్తగంగునివాడ
తెలుగుదేశం పార్టీ యువత
చందులూరు, ఎల్.కోట మండలం
గనివాడ సతీష్
గేదెల అర్జునరావు
యడ్ల ఆదిత్య
గనివాడ శ్రీను
గనివాడ రాము
నాగిరెడ్డి లక్ష్మణ్
నాగిరెడ్డి గౌరి
గేదెల మోహన్
ఎస్.డి.ప్రసాద్
గనివాడ దేముళ్ళు
గనివాడ రాజేంద్రనాయుడు
రావడ త్రిమూర్తులు
గనివాడ దేముళ్ళు
తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు
మరియు మండల ప్రజలు - లక్కవరపుకోట మండలం

జననేతకు జన్మదిన శుభాకాంక్షలు
Happy Birthday
స్నేహశీలి, నిగర్వి, విద్యా వంతుడు, సమాజ అభివృద్ధే ధ్యేయంగా అహర్నిశలు
పేదల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న మా యువ నాయకుడు
గౌ॥ శ్రీ గొంప క్రిష్ణ గారికి జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ గొంప క్రిష్ణ గారు
టిడిపి యువ నాయకులు,
ఎస్.కోట నియోజకవర్గం
రాయవరపు చంద్రశేఖర్ గారు
విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు
జుత్తాడ రామసత్యం
మండల పార్టీ సెక్రటరీ
ఆడారి రమేష్
మాజీ ఎంపిటిసి, ఎస్.కోట
మాదిబోయిన మంగరాజు
మాజీ వార్డ్‌మెంబర్
ఆడారి ఉమామహేశ్వరరావు
సర్పంచ్, గోపాలపల్లి
దండుపాటి ఎర్రినాయుడు
వెంకటరమణపేట
గనివాడ సన్యాసినాయుడు
సీనియర్ నాయకులు, విన్నకాపల్లి
బోని ఈశ్వరమ్మ
సర్పంచ్, అలుగుబిల్లి
మేడిశెట్టి అప్పలరాము
మాజీ సర్పంచ్, రేవళ్లపాలెం
గొల్లు నారాయణమూర్తి
మాజీ సర్పంచ్, కొట్టం
సత్తిబాబు, గొరపల్లి ఈశ్వరరావు
కొట్టం
మండా త్రినాథ్
పార్టీ ప్రెసిడెంట్, మామిడిపల్లి
లగుడు అప్పారావు
కో-ఆపరేటివ్ బ్యాంకు మాజీ ప్రెసిడెంట్, ధర్మవరం
కె.వి.సత్యనారాయణ
యూత్ ప్రెసిడెంట్, ధర్మవరం
కిలపర్తి హరి
ఐ టిడిపి, ఎస్.కోట
కోరుకొండ శ్రీనివాసరావు
మాజీ సర్పంచ్, వాసి
సన్నిబాబు
సీనియర్ నాయకులు, తిమిడి
గోగాడ అప్పారావు
మాజీ సర్పంచ్, శాంతజీవిరమ్మపేట
గోగాడ వెంకటరావు
సీనియర్ నాయకులు, శాంతజీవిరమ్మపేట
కొట్యాట జగదీష్
సర్పంచ్, శివరామరాజుపేట
కొట్యాట నాయుడు
నాయకులు, శివరామరాజుపేట
కిలపర్తి నాయుడు
టిడిపి నాయకులు, పోతనాపల్లి
కిలపర్తి జగదీష్
మాజీ సర్పంచ్, వీరనారాయణం
బొబ్బిలి శ్రీను
పార్టీ ప్రెసిడెంట్, కృష్ణాపురం
కోరుకొండ అప్పారావు
సీతమ్మపేట మాజీ ఎంపిటిసి
బువత క్రిష్ణ
సీతమ్మపేట
యలమంచిలి బుచ్చిబాబు
సీతమ్మపేట
ఆడారి సూరి అప్పారావు
బొడ్డవరం
ఇందుకూరి శ్రీనివాసరావు & రవివర్మ, రాజీ పేట
మతాల ఎర్రినాయుడు
మాజీ ఎంపిటిసి
గంజి గంగునాయుడు
పెదకండేపల్లి
మెదపరెడ్డి శ్రీను
గ్రామ కమిటీ అధ్యక్షులు, చిన్నకండేపల్లి
కస్తూరి రవి
దారపర్తి
గోగాడ సత్యం
మాజీ సర్పంచ్, కొత్తూరు
లగుడు ఎర్రినాయుడు
వేములపల్లి
తొత్తడి సన్యాసయ్య
మాజీ సర్పంచ్, చామలాపల్లి
తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు
మరియు మండల ప్రజలు - ఎస్.కోట మండలం

గొంప క్రిష్ణ అందజేసిన పరీక్షల మెటీరియల్‌తో విద్యార్థులు

సేవా స్ఫూర్తి.. నిత్య దీప్తి

- మంచి మనసు చాటుకున్న గొంప కృష్ణ
- నియోజకవర్గంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు

రైతులకు కిట్లు అందజేస్తున్న గొంప కృష్ణ

ఆయనో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఐదంకెల్లో జీతం. అంతకుమించి తానా సభ్యులు. సాధారణ వ్యవసాయ కుటుంబంలో పుట్టినా, ఉన్నతస్థాయి కొలువులో చేరారు. కానీ ఏదో తెలియని వెలితి. మనసంతా సొంతూరుపైనే. జ్ఞాపకాలన్నీ సొంత ప్రాంతం చుట్టూనే. పుట్టి పెరిగిన ఊరికి, ప్రాంతానికి ఏదైనా చేయాలని తపించారు. అందుకు సామాజిక సేవా మార్గాన్ని ఎంచుకున్నారు. అనేక రూపాల్లో ప్రజలకు అండగా నిలిచారు. ఆయనే.. టిడిపి యువ నేత, తానా సభ్యులు గొంప క్రిష్ణ.

ప్రజాశక్తి-వేపాడ

వేపాడ మండలంలోని అంకాజోష్యులపాలెం గ్రామానికి చెందిన గొంప సూర్యనారాయణ, అప్పలనర్సమ్మ దంపతుల పెద్ద కుమారుడు గొంప క్రిష్ణ. సుమారు 15 ఏళ్లుగా శృంగవరపుకోట నియోజకవర్గంలో విరివిగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో ప్రధానంగా కరోనా సమయంలో ప్రజలకు అండగా నిలిచారు. కరోనా విలయంతో ప్రజలంతా భయాందోళన చెందారు. ఎన్నో కుటుంబాలు ఉపాధికి దూరమై ఇళ్లకే పరిమితమయ్యాయి. అటువంటి తరుణంలో జన్మభూమి ఆర్గనైజేషన్ ద్వారా వైజాగ్ వాలంటీర్స్ సంస్థ ఆధ్వర్యాన పేదలకు నిత్యావసర సరుకులను గొంప క్రిష్ణ అందజేశారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎంతోమంది కరోనా రోగులకు ఆక్సిజన్ సిలిండర్లను పంపిణీ చేశారు. విజయనగరం జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేశారు. శృంగవరపుకోట నియోజకవర్గ రైతుల కోసం తానా ద్వారా భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు గొంప క్రిష్ణ. మూడు వేల మంది రైతులకు పురుగుల మందుల రక్షణ పరికరాలను అందజేశారు. 300 మంది రైతులకు స్ప్రేయింగ్ మిషన్లు పంపిణీ చేయించారు. కేన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరం నిర్వహించారు. నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న మూడు వేల మంది విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల కోసం పెన్నులు, ప్యాడ్లు, ఇతర స్టేషనరీ మెటీరియల్‌ను అందజేశారు.

అంతేకాదు, ఆపత్కాలంలో ఎన్నో కుటుంబాలకు అండగా నిలిచారు. శృంగవరపుకోట మండలం సంతగౌరమ్మపేట గ్రామంలో ఇటీవల భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో సర్వం కోల్పోయిన చిరువ్యాపారులకు అండగా ఉంటామని, వారి వ్యాపారం కోసం అధునాతనమైన బండ్లు సమకూరుస్తామని గొంప క్రిష్ణ భరోసా ఇచ్చి, సాయం చేశారు. కందుకూరు ఘటనలో బాధిత కుటుంబాలకు రూ.8 లక్షలను అందజేశారు. లక్కవరపుకోట మండలం రేగ గ్రామంలో అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం చేశారు. నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. వేపాడ మండలం ఆతవ గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త జామి రాము గుండెపోటుతో మరణిస్తే ఆయన కుటుంబానికి రూ.25 వేలు ఆర్థిక సాయమందించారు. కొత్తవలస మండలం కంటకాపల్లి గ్రామంలో విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయిన మేడిశెట్టి సత్తిబాబు కుటుంబానికి రూ.10 వేలు సాయం చేశారు. ఇలా గొంప క్రిష్ణ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు.

జన్మభూమి సంస్థ ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ

ఉద్యోగాన్ని వదిలి ప్రజాసేవకై..

టిడిపి నాయకులు ఎం.మంగరాజు

ప్రజాశక్తి-శృంగవరపుకోట

అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదిలి పుట్టిన ఊరికి, కన్నతల్లికి సేవ చేయాలనే ఉద్దేశంతో నియోజకవర్గానికి గొంప క్రిష్ణ వచ్చారని టిడిపి నాయకులు ఎం.మంగరాజు తెలిపారు. టిడిపి శృంగవరపుకోట నియోజకవర్గ నాయకులు గొంప క్రిష్ణ జన్మదినం సందర్భంగా 'ప్రజాశక్తి' ప్రత్యేక సంచికకు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆయన మాటల్లోనే..

తానా ఫౌండేషన్ ద్వారా విజయనగరం జిల్లా కోఆర్డినేటర్‌గా గొంప క్రిష్ణ ఉండి అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. చంద్రబాబు అధికారంలో ఉన్న సమయంలో డిజిటల్ క్లాసుల ఏర్పాటు కోసం 2016లో నియోజకవర్గంలోని శృంగవరపుకోట మండలంలో ధర్మవరం, జామి, వేపాడ మండలంలో కల్లేపల్లి తదితర ఉన్నత పాఠశాలలకు కంప్యూటర్లు, ప్రొజెక్టర్లను అందించారు. కష్టాల్లో ఉన్నవారిని సమయస్ఫూర్తితో ఆదుకొన్నారు. ఇటీవల నియోజకవర్గంలో జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు ఆయన సాయమందించారు. మండలంలోని సంతగౌరమ్మపేటలో నాలుగు దుకాణాలు అగ్నికి ఆహుతి కాగా, అందులో నాయీబ్రాహ్మణుల దుకాణాలు రెండు కాలిపోయాయి. వారికి తమ వృత్తిని నిర్వహించుకునేందుకు రెండు మోడల్ కుర్చీలను ఆయన విరాళంగా ఇచ్చారు. నియోజకవర్గంలోని రోడ్లపైన వ్యాపారాలు చేసుకునే వారికి నీడ కోసం టాప్ ఉన్న 100 తోపుడుబండ్లను తయారు చేయించి వారికి ఇచ్చేందుకు సిద్ధంగా ఉంచారు. గొంప క్రిష్ణ సేవలు ఈ నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయి. రానున్న రోజుల్లో ఆయన మరెన్నో సేవలు చేసి ప్రజల్లోకి వెళ్తారు.

యువతలో టిడిపికి ఆదరణ

తానా సభ్యులుగా గొంప క్రిష్ణ గత 15 ఏళ్లుగా నియోజకవర్గంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టారు. రైతులకు అండగా నిలిచారు. విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. గొంప కృష్ణ చేస్తున్న కార్యక్రమాల పట్ల యువత ఆకర్షితులవుతున్నారు. క్రమంగా టిడిపికి వారంతా దగ్గరవుతున్నారు. గ్రామ స్థాయిలో యువ సైన్యం ఏర్పాటుకు గొంప కృష్ణ కృషిచేస్తున్నారు. పార్టీ తరపున సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రధానంగా యువతను, మహిళలను ఆకర్షించడంలో ఆయనకు ఆయనే సాటి. భవిష్యత్తులో నియోజకవర్గంలో టిడిపికి పూర్వవైభవం తెచ్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు.

- సేనాపతి గణేష్,
ఐటిడిపి వేపాడ మండల అధ్యక్షులు

గొంప సేవలు అవసరం

గోపాలపల్లి సర్పంచ్ ఆడారి మహేశ్వరరావు

ప్రజాశక్తి-శృంగవరపుకోట

శృంగవరపుకోట నియోజకవర్గానికి టిడిపి నియోజకవర్గ యువ నాయకులు గొంప క్రిష్ణ సేవలు ఎంతో అవసరమని గోపాలపల్లి సర్పంచ్ ఆడారి మహేశ్వరరావు అన్నారు. టిడిపి శృంగవరపుకోట నియోజకవర్గ నాయకులు గొంప క్రిష్ణ జన్మదినం సందర్భంగా 'ప్రజాశక్తి' ప్రత్యేక సంచికకు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆయన మాటల్లోనే..

సర్పంచ్‌గా గెలుపొందిన నాటి నుంచి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గాని, పార్టీ నాయకులు గాని ఎవరూ పట్టించుకోలేదు. కానీ గొంప క్రిష్ణ ఈ నియోజకవర్గానికి వచ్చిన నాటి నుండి మా ఊరికి వచ్చి 'నేనున్నాను.. మీకు ఏ ఆపదొచ్చిన నేను చూసుకుంటా'నని భరోసా ఇచ్చారు. ఇచ్చినట్లే పలు సేవా కార్యక్రమాలు కూడా ఆయన చేశారు. నియోజకవర్గ రాజకీయాల్లో టిడిపి యువ నేత గొంప కృష్ణ ప్రవేశించిన నాటి నుంచి ఇక్కడ ప్రజల్లో గాని, యువతలో గాని నూతన ఉత్తేజం మొదలైంది. రానున్న రోజుల్లో అటు పార్టీకి గాని, ఇటు ప్రజలకు గాని ఆయన ఎంతో ఉపయోగ పడతారు. అటువంటి వ్యక్తిని అందరూ ఆదరించాలి. గొంప క్రిష్ణ చేస్తున్న సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యమై ఆయనతోపాటు ఉంటూ నా సేవలను ప్రజల కోసం వినియోగిస్తాను.

విద్యకు క్రిష్ణ పెద్దపీట

టిడిపి నియోజకవర్గ యువ నాయకులు గొంప క్రిష్ణ విద్యావంతుడు కావడం వల్ల విద్యారంగంలో సమస్యలపై ఆయనకు అవగాహన ఉంది. అందుకే పేదపిల్లల విద్యాభివృద్ధికి సాయం చేస్తున్నారు. మా గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, ఇతర సామగ్రి అందించారు. గ్రంథాలయంలో పోటీ పరీక్షల పుస్తకాలను సమకూర్చారు. నిరుపేదలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నారు. అలాంటి వ్యక్తికి మద్దతిస్తే నియోజకవర్గ వ్యాప్తంగా సేవలందిస్తారు. గొంప క్రిష్ణను ఎమ్మెల్యేగా గెలిపించి, అసెంబ్లీకి పంపించాలి. మరోసారి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయాలని. అప్పుడే నియోజకవర్గంతోపాటు రాష్ట్ర అభివృద్ధి కూడా సాధ్యమవుతుంది.

- పొట్నూరు రేవతి, టిడిపి నాయకురాలు,
డబ్బిరాజుపేట, వేపాడ మండలం

జన్మదిన శుభాకాంక్షలు
స్నేహశీలి, నిగర్వి, విద్యా వంతుడు, సమాజ అభివృద్ధే ధ్యేయంగా అహర్నిశలు పేదల అభ్యున్నతి కోసం కృషిచేస్తున్న మా యువ నాయకుడు
Happy Birthday
గౌ॥ శ్రీ గొంప క్రిష్ణ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ గొంప క్రిష్ణ గారు
టిడిపి యువ నాయకులు,
ఎస్.కోట నియోజకవర్గం
బండారు పెదబాబు
మాజీ జెడ్‌పిటిసి, జామి
లగుడు రవికుమార్
టిడిపి మండల పార్టీ అధ్యక్షులు
రెడ్డి పైడిబాబు
టిడిపి మండల పార్టీ మాజీ అధ్యక్షులు
అప్పలనాయుడు
జామి గ్రామ కమిటీ
త్రివేణి
మాజీ సర్పంచ్, జామి
అప్పలనాయుడు
మాజీ సర్పంచ్, పావాడ
స్వామినాయుడు
కో-ఆపరేటివ్ మాజీ అధ్యక్షులు
శంకర్
యూత్ ప్రెసిడెంట్, జామి
అప్పలనాయుడు
విశాఖ డైయిరీ
తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు
మరియు మండల ప్రజలు - జామి మండలం

ఏళ్లు గడుస్తున్నా.. పరిష్కారం కాని సమస్యలెన్నో..!

విజయరామ సాగర్ నిర్మాణానికి వేసిన శిలాఫలకం

ప్రజాశక్తి- శృంగవరపుకోట

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తి చేసుకున్నా నియోజకవర్గంలోని ఎన్నో సమస్యలు పరిష్కారానికి నోచుకోకుండా అలానే ఉండిపోయాయి. ప్రధానంగా పెందుర్తి నుండి కొత్తవలస, లక్కవరపుకోట, శృంగవరపుకోట మీదుగా బొడ్డవర వద్ద ఏజెన్సీ ముఖ ద్వారంగా ఉన్న అరకు వెళ్లే రహదారిని కలిపే రహదారిని నాలుగు లైన్లుగా తీర్చి దిద్దుతామని ఇచ్చిన హామీలు నేటికీ ఒక్క అడుగైనా ముందుకు సాగలేదు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కోసం జామి, లక్కవరపుకోట మండలాల ప్రజలు ఎప్పటి నుంచో పోరాటం చేస్తున్న ప్రభుత్వ కళాశాలల మంజూరు కలగానే మిగిలిపోయింది. జూనియర్ కళాశాల మంజూరు కాకపోవడంతో ఈ మండలాలకు చెందిన విద్యార్థులు విజయనగరం, శృంగవరపుకోట, విశాఖ పట్టణానికి పోయి చదువుకోవాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. వేలాది మంది చెరకు రైతులకు నష్టం కలిగించేలా భీమసింగి సహకార చక్కెర ఫ్యాక్టరీని రాష్ట్ర ప్రభుత్వం మూసేయడం నియోజకవర్గానికి తీరని లోటు.

కొత్తవలస, జామి, వియ్యం పేట, లక్కవరపుకోట, కొట్టం, అలమండ, బొద్దాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అరకొర వసతులతోనే నడుస్తున్నాయి. నియోజకవర్గంలోని రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్లు, గ్రామ సచివాలయాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదు. కొన్ని భవనాలు సిద్ధమైనప్పటికీ గ్రూపుల విభేదాల వల్ల, బిల్లులు చెల్లించలేదని అవి ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలలో చాలీ చాలని గదులలో సచివాలయ సిబ్బంది విధులను నిర్వర్తిస్తున్నారు. వేపాడ మండలంలోని మారిక గిరిజన గ్రామంలో 250 కుటుంబాలు నివసిస్తున్నా ఈ గ్రామానికి నేటి వరకు రహదారి సౌకర్యం కూడా పూర్తిస్థాయిలో కలగలేదు. మరికొన్ని గిరిజన గ్రామాలైన చిన్న దుంగాడ, పెద్ద దుంగాడ, కె.జి.పూడి పంచాయతీ పరిధిలో గల తొమ్మిది గిరిజన గ్రామాలకు పూర్తిస్థాయిలో రహదారి సౌకర్యంతో పాటు ఆయా గ్రామాలలో కనీస మౌలిక సౌకర్యాలు కూడా ఏర్పాటు కాలేదు. శృంగవరపుకోట మండలంలోని దారపర్తి పంచాయతీ పరిధిలో గల 12 గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యంతో పాటు మంచినీరు వంటి కనీస సౌకర్యాలు లేక గిరిజనలు కొండ ప్రాంతాలలో ప్రవహించే సెలయేళ్లపై ఆధారపడవలసిన పరిస్థితి ఏర్పడింది. దీంతో గిరిజనులు అనారోగ్యం పాలవుతున్నారు. ఎవరికైనా రోగం వచ్చి ఆస్పత్రికి వెళ్లాలంటే డోలీ మోత తప్పడం లేదు. దీంతో సకాలంలో వైద్యం అందక మార్గం మధ్యలో ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు కోకొల్లలు. కొత్తవలస మండలంలోని శారద, జిందాల్, లక్కవరపుకోట మండలంలోని గోల్డ్ స్టార్, మహా మాయ కంపెనీలు వెదజల్లుతున్న కాలుష్యంతో ఈ కంపెనీలకు చుట్టుపక్కల ఉన్న పదుల సంఖ్యలో గ్రామాలు కాలుష్యం బారిన పడి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు వీటి వంక కన్నెత్తైనా చూడకపోవటంతో ఈ కంపెనీల యాజమాన్యాలు కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి.

నియోజకవర్గంలో జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు ఉన్నప్పటికీ వారికి క్రీడలలో తర్ఫీదు ఇచ్చేందుకు సరైన మైదానాలు గాని, శిక్షకులు గాని లేకపోవడంతో క్రీడాకారులు వారి ప్రతిభను ప్రదర్శించలేక గ్రామస్థాయి క్రీడాకారులుగానే మిగిలిపోతున్నారు.

పెండింగ్ పనులు పూర్తయ్యేనా?

నియోజకవర్గంలో గల గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్ల నిర్మాణాలు ఈ ప్రభుత్వంలో పూర్తవుతాయో లేదోనని నియోజకవర్గ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వీటితోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, నాడు నేడు ఫేజ్ టులో ఎంపికైన పాఠశాలలో సకాలంలో నిర్మాణాలు జరగాల్సి ఉన్నప్పటికీ ఈ పనులు నత్తనడకన సాగుతూ ఉన్నాయి. పలు ప్రభుత్వ కార్యాలయాలు, వసతి గృహాలు, శిథిలావస్థకు చేరినప్పటికీ వాటికి నిధులు మంజూరు చేయడంలో గాని పనులు ప్రారంభించడంలో అధికారులు విఫలమవుడంతో విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు.

భూ సేకరణ నిలుపుదల చేయాలి

ఇప్పటికే గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం భూములు కోల్పోయి ఉన్న రైతులపై మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్లు పోలవరం ఎడమ కాలువ కోసం మరికొంత భూమిని కోల్పోవాల్సి వచ్చింది. పోలవరం ఎడమ కాలువ డిజైన్ మార్చాలని, 2013 చట్టం ప్రకారం భూసేకరణకు చర్యలు చేపట్టాలని, భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి ఇవ్వాలని, రైతులు తీవ్రస్థాయిలో ఉద్యమాలు చేస్తున్నా ఎటువంటి సమాధానం చెప్పకుండా పచ్చటి పంట పొలాల్లో సర్వే చేపడుతున్నారు. నియోజకవర్గంలోని పోలవరం కాలువ నిర్మాణానికి భూములు కోల్పోతున్న రైతుల డిమాండ్లను పరిశీలించి. వెంటనే జిల్లా అధికారులు గ్రామ సభలు పెట్టి రైతులకు నష్ట పరిహారంపై, డిజైన్ మార్పుపై స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వెంటనే సర్వే పనులు నిలుపుదల చేసి రైతులతో చర్చలు జరపాలని నియోజకవర్గ రైతులు కోరుతున్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. గ్రామాలకు దూరంగా విశాల ప్రాంతాలలో ఉన్న వసతి గృహాలకు నేటికీ సరైన ప్రహరీల నిర్మాణం లేకపోవడం. ప్రహరీలు నిర్మించిన వసతి గృహాలలో చెట్లు, ముళ్ళ తుప్పలు పెరిగి విపరీతమైన విష సర్పాలు కీటకాలు వల్ల విద్యార్థులు భయాందోళనలకు గురికావడం పలుమార్లు విషసర్పాలను పట్టేవారిని పిలిపించి సర్పాలను పట్టించడం జరుగుతున్నా అభివృద్ధి చేయడం లేదు. ప్రభుత్వ వసతి గృహాలలో మౌలిక సదుపాయాల కల్పించి ప్రహరీలు లేని వసతి గృహాలకు వెంటనే ప్రహరీల నిర్మాణాలు చేపట్టి 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభానికి వసతి గృహాలను అభివృద్ధి చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

సాగునీటి సమస్యలు ఎన్నటికి తీరేనో?

వేపాడ మండలంలోని భూములకు రైవాడ రిజర్వాయర్ నీటిని సాగుకు కేటాయించాలని ఎన్నో ఉద్యమాలు చేసినప్పటికీ అధికారులు హామీలు హామీలుగానే మిగులుతున్నాయే తప్ప సాగునీటికి నీరు అందించలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. విజయరామ సాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం 2003లో అప్పటి చిన్న తరహా నీటి పారుదల శాఖ మంత్రి కెఇ ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. నాడు శంకుస్థాపన చేసిన శిలాఫలకం నేటికీ శిలగానే మిగిలిపోయింది. అదే మండలంలో వీలుపర్తి పంచాయతీ పరిధిలో మినీ రిజర్వాయర్ నిర్మాణానికి విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు రూ.6 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఈ రిజర్వాయర్ నిర్మాణం కోసం అప్పటి జిల్లా కలెక్టర్ ఎం.ఎం.నాయక్ పరిశీలన కూడా చేశారు. ఈ రిజర్వాయర్ పూర్తయితే వేపాడ మండలంతో పాటు లక్కవరపుకోట మండలం సాగు భూములు సస్యశ్యామలంగా ఉండేవి. ఇటువంటి సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి రైతు పండించే పంట సాగుకు నీరందిస్తే రైతే రాజు అన్న మాట నిజమవుతుంది.

గిరిజన యూనివర్శిటీ కల నెరవేరేనా?

ఇటు విశాఖకు అటు అరకు, పాడేరు ఏజెన్సీకి ముఖద్వారమైన శృంగవరపుకోట నియోజకవర్గంలోని కొత్తవలసలో గిరిజన యూనివర్సిటీ నిర్మాణానికి భూ సేకరణ చేపట్టారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో యూనివర్సిటీ ప్రహరీ కూడా నిర్మించడం జరిగింది. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చింది. అప్పటి నుండి గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనే మాట కనుమరుగైంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గిరిజన యూనివర్సిటీని ఈ నియోజకవర్గంలో ఏర్పాటు చేసి అభివృద్ధికి తోడ్పడాలని పలువురు మేధావులు, ప్రజలు కోరుకుంటున్నారు.

మూడేళ్లుగా నత్తనడకన సాగుతున్న వంద పడకల ప్రభుత్వాసుపత్రి

కాలుష్యం వెదజల్లుతున్న మహామ్మాయ పరిశ్రమ

టిడిపి విజయమే లక్ష్యం

శృంగవరపుకోట నియోజకవర్గంలో టిడిపి విజయమే లక్ష్యంగా యువ నేత గొంప క్రిష్ణ పనిచేస్తున్నారు. పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారు. మరోవైపు నియోజకవర్గంలో 15 ఏళ్లుగా సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల నోట్లో నాలుకలా మెసులుతున్నారు. ప్రజలు, రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తి. విద్యావంతుడు కూడా. అలాంటి వ్యక్తికి అందరూ మద్దతివ్వాలి. అప్పుడే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుంది.

- జనపరెడ్డి ఈశ్వరరావు,
టిడిపి విశాఖపట్నం పార్లమెంటరీ కమిటీ సభ్యులు

ప్రజా సేవంటే గొంప క్రిష్ణకు ఇష్టం

ప్రజలకు సేవ చేయడమంటే గొంప క్రిష్ణకు ఇష్టం. అందుకే ఉన్నతస్థాయి ఉద్యోగాన్ని విడిచిపెట్టి పూర్తిస్థాయిలో ప్రజా సేవకు సిద్ధమయ్యారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. రైతులకు రక్షణ పనిముట్లు అందజేశారు. విద్యార్థులకు, యువతకు సహాయం చేస్తున్నారు. దీనివల్ల నియోజకవర్గంలో టిడిపికి యువతలో ఆదరణ పెరిగింది. కృష్ణకు అందరూ మద్దతిస్తే నియోజకవర్గంలో పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తారు.

- మంచిన అప్పలసూరి,
ఎఎస్‌పేట మాజీ సర్పంచ్, వేపాడ మండలం

టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న యువ నాయకులు గొంపక్రిష్ణ

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న గొంప క్రిష్ణ

చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా కేకు కట్ చేస్తున్న క్రిష్ణ

యువగళం పాదయాత్రలో యువనేత నారా లోకేష్‌తో గొంప క్రిష్ణ

టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు అశోక్‌గజపతిరాజును సన్మానిస్తున్న గొంప క్రిష్ణ

గొంప క్రిష్ణ ప్రస్థానం

తానా ఆధ్వర్యాన రైతులకు కిట్లను పంపిణీ చేస్తున్న టిడిపి నేతలు భరత్, క్రిష్ణ

మాజీమంత్రి గంటా శ్రీనివాసరావుతో యువ నేత గొంప క్రిష్ణ

సంతగైరమ్మపేటలో అగ్నిప్రమాద బాధితులకు సాయం అందిస్తున్న గొంప క్రిష్ణ

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి యువ నేత గొంప క్రిష్ణ

విద్యుత్తు ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా చేపట్టిన ధర్నాలో పాల్గొన్న గొంప క్రిష్ణ


గొంప క్రిష్ణను సన్మానిస్తున్న గ్రామస్తులు

పరదేశిమాంబ అమ్మవారి ఉత్సవాల్లో మాట్లాడుతున్న యువ నాయకులు గొంప క్రిష్ణ ;

టిడిపి అధినేత చంద్రబాబు జన్మదినం సందర్భంగా గొంప క్రిష్ణ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం;

కందుకూరు ఘటనలో బాధితుల కోసం వర్ల రామయ్యకు రూ.8 లక్షలు అందజేస్తున్న గొంప క్రిష్ణ

జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY
స్నేహశీలి, నిగర్వి, విద్యావంతుడు, సమాజ అభివృద్ధే ధ్యేయంగా
అహర్నిశలు పేదల అభ్యున్నతి కోసం కృషిచేస్తున్న మా యువ నాయకుడు
గౌ॥ శ్రీ గొంప క్రిష్ణ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
గొంప వెంకటరావు
మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి,
వేపాడ మండల టిడిపి అధ్యక్షులు
బానాది-2 పాల సంఘం అధ్యక్షులు
గొంప తులసి
ఎంపిటిసి,
బానాది
శ్రీ గొంప క్రిష్ణ గారు
టిడిపి యువ నాయకులు,
ఎస్.కోట నియోజకవర్గం
దాసరి లక్ష్మి
మాజీ ఎంపిపి,
వేపాడ
కొట్యాడ రమణమూర్తి
మండల టిడిపి ప్రధాన కార్యదర్శి
పాటూరు
పోతల వెంకటరమణ
మండల టిడిపి ఉపాధ్యక్షులు,
భర్తవానిపాలెం
గుమ్మడి భారతి
నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు,
ఎస్.కోట నియోజకవర్గం, వేపాడ మండలం
జనపరెడ్డి ఈశ్వరరావు
విశాఖ పార్లమెంట్ సమన్వయ కమిటీ మెంబర్
బొద్దాం
మంచిన అప్పలసూరి
మండల టిడిపి కోశాధికారి,
ఆకులసీతంపేట
నిరుజ్యోగి ఈశ్వరమ్మ
మండల టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి,
సింగరాయి
గోకాడ నాగభూషణ్
మండల టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి,
వీలుపర్తి
శానాపతి లీల
సర్పంచ్,
వీలుపర్తి
నిరుజ్యోగి బంగారునాయుడు
మండల టిడిపి కార్యదర్శి,
వేపాడ
రంధి మహేశ్వరరావు
మండల టిడిపి కార్యదర్శి,
నల్లబెల్లి
కోమనాపల్లి మహేష్
మండల టిడిపి కార్యదర్శి,
వల్లంపూడి
ముక్క రామకృష్ణ
తెలుగుయువత మండల అధ్యక్షులు,
వేపాడ మండలం
శానాపతి గణేష్
మండల ఐ టిడిపి అధ్యక్షులు,
వేపాడ
గొర్లె నాగరాజు
మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకులు
బల్లంకి గ్రామం
తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు
మరియు మండల ప్రజలు - వేపాడ మండలం